గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 279 :: హైద్రాబాద్. 11-11-1961 శుక్రవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

దేశంలో నిరుద్యోగులసంఖ్య 16 లక్షలు!

కలకత్తా, నవంబర్ 10

గత సంవత్సరం జూలై మాసాంతంలో 1,461,925 గురు దేశమంతటి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీ కేంద్రాలలో తమ పేర్లను ఉద్యోగార్థం నమోదుచేయగా యీసంవత్సరం అదేకాలంలో 1,533,582 గురు నమోదు చేయించారని అధికారవర్గాలు తెలిసింది. అంటే దేశంలో గత సంవత్సరం 101,657 గురు నిరుద్యోగులు అధికమైనట్లే.

సువర్ణావకాశం

[illegible] ప్లాట్ల వేలం

అమీర్‌పేటలో "గ్రీన్ ల్యాండ్" సమీపాన కర్మాగారపు రోడ్‌లోని కాలిగల పాడుపడ్డ ప్రదేశంగల రెండు ప్లాట్లు నవంబర్ 13 ఆదివారం సాయం 10-00 గంటలకు వేలం వేయబడును.

వివరాలకు:

దాదాభాయ్ అండ్ సన్స్ అండ్ జాన్స్

ఆక్షనీర్లు, కమిషన్ ఏజంట్లు,

ఆఫీస్: గాంధీ, శంకర్ మేస్ హోటల్ వద్ద, హైద్రాబాద్ ఎ.పి.

B. A. P.

దేశంలో ఉద్యోగాలులేనివారు, మనుష్యులుదొరకనిఉద్యోగాలు

రష్యా-అమెరికా సమస్యల పరిష్కారం

చర్చలద్వారా ప్రయత్నించాలనే రూశ్వెల్టు పద్ధతిని కెనెడీ పాటించగలడని మాస్కో ఆశాభావం

మాస్కో, నవం 10

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన కెనెడీని సోవియట్ ప్రధాని కాస్ట్రేవ్ అభినందించినట్లు టాస్ వార్తాసంస్థ గత రాత్రి పేర్కొన్నది.

మాస్కో రేడియో వ్యాఖ్యాత వెలెంటిన్ జోరిన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కెనెడీ ఫ్రాంక్లిన్ రూశ్వెల్టు వలెనే సోవియట్-అమెరికాల మధ్యగల సంబంధాల్ని చర్చలద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించే విధానాన్ని అమలు జరపగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

"చర్చలద్వారా పరిష్కారంకాని అమెరికా-రష్యా సమస్యలేవీ లేవని రూశ్వెల్టు ప్రధమంగా గ్రహించాడు. కెనెడీ యిప్పుడా విధానాన్నే పాటిస్తాడని ఆశిస్తున్నాను. కెనెడి గెలుపు ఐసెన్‌హోవర్- నిక్సన్‌ల విధానాలు విఫలమైనట్లు నిరూపిస్తుంది. రిపబ్లికన్ పార్టీ దానివిధానాలపట్ల అమెరికా ప్రజలు అవిశ్వాసం ప్రకటించారు. ఎన్నికల ఫలితం విని అమెరికా ప్రజలలో అధికసంఖ్యాకులు కుదుటపడినారు" అని ఆయనన్నారు.

అమెరికా సెనేట్, ప్రతినిధుల సభలలో మెజార్టీ

డెమోక్రాట్లకు తిరిగి లభ్యం

న్యూయార్క్, నవంబర్ 10

మెజారిటీ కొంచెం తగ్గినా సెనేట్ ప్రతినిధులసభలోనికంట్రోలును డెమోక్రాట్లు నిలుపుకొన్నారు. డెమోక్రాటిక్ అభ్యర్థి కెనెడీయే అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు అధమం మరో రెండు సంవత్సరాలవరకయినా ప్రభుత్వంలో విభజన ఉండదు. ఏకపక్ష అధికారం కొనసాగుతుంది.

గతఆరేండ్లుగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రిపబ్లికన్ కావడం, ప్రతి ఎన్నికలో డెమోక్రాట్లకు మెజార్టీ ఎక్కువయ్యే కాంగ్రెసు సభను ఎదుర్కోడం జరిగేది. వచ్చే కాంగ్రెసు ఎన్నికలు - 1962 - వరకైనా కెనెడికి ఆ బాధ ఉండదు

సెనేటర్ కెనెడి చాలా తక్కువ మెజార్టీట్లతో గెలుపొందటమే కాంగ్రెసులో డెమోక్రట్ల మెజార్టీ తగ్గడానికి కారణం.

ఆంధ్రునికి బుడాపెస్టు యూనివర్సిటీ డాక్టరేట్

డా॥ జి. వి. జి. జగన్నాధరాజు

బుడాపెస్టు, నవం 10

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆచార్యుడుగా పనిచేసిన డా॥ జి. వి. జి. జగన్నాధ రాజునకు "అల్యూమినం భౌతిక రసాయనిక లక్షణాలు" అను విషయముపై థీసిస్ అందజేసినందుకు బుడాపెస్టు యూనివర్సిటీ (హంగెరీ) డాక్టరేట్ పట్టం ఇచ్చింది. ఈయూనివర్సిటీలో డాక్టరేట్ పొందిన ప్రథమ విదేశీయుడీయనే.

నిజామాబాద్‌లో సహకార వారోత్సవాలు

నిజామాబాద్, నవం 10

నిజామాబాద్ సహకార సంఘాలన్నీ కలిపి నవంబరు 5 నుండి 11 వరకూ అఖిలభారత సహకార వారోత్సవాల్ని సమిష్టిగా జరుపుకొంటున్నవి.

మొదటిరోజున సహకార మార్కెటింగ్ సంఘకార్యాలయం నుండి పెద్ద ఊరేగింపు తీయబడింది. సహకార సెంట్రల్ బ్యాంక్ ఆవరణ చక్కగా అలంకరించబడింది. సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువుల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.

జిల్లా కలక్టర్ శ్రీ రాయ్ దిల్ సుఖ్ రాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసన సభ్యులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు, సహకార బ్యాంక్‌ల డైరెక్టర్లు తదితర ప్రముఖులనేకులు పాల్గొనిరి.

శ్రీ మాధవరావు దేశ్‌పాండే (ఎం. ఎల్. ఏ.) శ్రీ నాగనాథ్‌రావు తమ్మవర్ ప్రసంగించారు.

తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డు

గవర్నర్ చే సభ్యుల నియామకం

హైద్రాబాద్, నవంబరు 10

గవర్నర్ తిరుమలై తిరుపతి దేవస్థానానికి యీ క్రింది ట్రస్టీలను నియమించారు. శ్రీయుతులు పైడి నరసింహ అప్పారావు, వి. జి. ఎం. ఏ. నరసింగరావు, పి. బసిరెడ్డి, దాసరి పెరుమాళ్ళు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ,(ఎం. ఎల్. ఏ.లు)దామెర్ల రమా కాంతరావు, (ఎం. ఎల్. సి) ఎన్. వెంకట కృష్ణయ్య నాయుడు, కె. వి. సోమయాజులు, పి. వి. చౌదరి, కె. ఆర్. కృష్ణయ్యశెట్టి, సి. మాధవరెడ్డి.

అందులో శ్రీ నరసింహ అప్పారావు 7వ తేదీన జరిగిన ట్రస్టీలబోర్డు సమావేశంలో అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకో బడినారు.

(ఎ. ఎన్. ఎస్.)

తూర్పు పాకిస్తాన్‌లో మృతుల సంఖ్య

1200మంది చనిపోయినటుల తాజా అంచనా

కరాచి, నవం 10

తూర్పుపాకిస్తాన్‌లోగత నెలవచ్చిన రెండు తుఫాన్‌లలో 12వందల మంది చనిపోయి ఉంటారని తాజా అంచనాలవల్ల తెలుస్తున్నది. అయితే ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఇంకా నికరమైన సమాచారం అందాల్సి ఉన్నది.

తూర్పుపాకిస్తాన్‌లో అక్టోబర్ 10వ తేదీన తిరిగి 31వ తేదీన రెండు మార్లు తుఫానులు వచ్చాయి.

అమెరికా చే "న్యూట్రాన్ బాంబు" ఉత్పత్తి

లండన్, నవం 10

"న్యూట్రాన్ బాంబ్" అను ఆణు ఆయుధఉత్పత్తిలో అమెరికా, రష్యా నధిగమించినట్లు తెలిసిందిరష్యనులు న్యూట్రాన్ ఆయుధాల ఉత్పత్తికై మిక్కిలి శ్రద్ధతో పనిచేయుచున్నారట "ఈ బాంబునుండి వెలువడు మారణకిరణాలు ఆరువందల గజాలపరిధిలోవ్యాపించిసమస్త ప్రాణులను చంపగలవు. కిరణాలు స్వల్పకాలంలోనే నశిస్తాయి. సైన్యం యీబాంబులతోదాడిచేసినతరువాతసన్నని రక్షకదుస్తులను ధరించి బాంబు ప్రభావమునకు గురియైనప్రాంతములో ప్రవేశించవచ్చు. ఈ బాంబుతో నగరాలను ధ్వంసం చేయకుండ యుద్ధం సాగించవచ్చు కిరణాలు కాంక్రీట్‌లో 5అడుగుల మేర ప్రవేశించగలవు." అని డెయిలీ ఎక్స్‌ప్రెస్ ప్రకటించింది.

అన్నంకొరత తీరడానికి వ్యవసాయాభివృద్ధి

పటంచేరూ సభలో మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఉద్బోధ

హైద్రాబాద్, నవం 10

"రోజురోజుకు జన సంఖ్య పెరుగుచున్నది. ఈరోజుల్లో మరణ సంఖ్యకన్న జనసంఖ్య అధికంగా యుంది. అధికమవుచున్న ప్రజలకు మనము అన్న, వసతి సౌకర్యాలు కలిగించలేకున్నాం"అని నవంబర్ 6 న పటంచెరూ లో రైతులు, సర్పంచులు, యితర గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్న సభయందు నూట్లాడుచు ప్రణాళిక, సమాచారమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.

"మనమప్పుడే తృతీయ ప్రణాళికలోకి ప్రవేశించాం. ద్వితీయ ప్రణాళికలో మన మెన్నో పనులుచేశాం అయినా ప్రజలకై చేయాల్సిందియింకా చాలా ఉంది. దేశాభివృద్ధి పనులలో గ్రామస్థులు ఉత్సాహంతో పాల్గొనాలి" అని పైసమితి అభివృద్ధి పనులను ప్రశంసిస్తూ శ్రీ రంగారెడ్డి అన్నారు.

బీదరైతులను, కూలీలను చిమిడించినట్లయితే వారిముఖరేఖల్లో సంతృప్తికరసూచనలే లేవనీ, వారి అవసరాలను తీర్చుటకు నిర్మాణాత్మక కృషి జరగాలనీ, పంచాయత్ రాజ్ అట్టి నిర్మాణాత్మకకృషి చేయగలదుగనుక ప్రజలనుండి ఆ విషయంలో తగు ప్రోత్సాహం లభించగలదని తాను ఆశిస్తున్నాననీ రెడ్డిగారన్నారు.

"రోడ్ల నిర్మాణంవల్ల అన్నకొరత తీరదు. ప్రజలు అధికోత్పత్తికై శ్రమించాలి. అధికోత్పత్తి జరగాలంటే వ్యవసాయమునభివృద్ధి చేయాలిఅట్లేశాస్త్రీయ పరిశ్రమల నభివృద్ధిపరచుటకు ఆ వస్తువులను ప్రజలు కొనాలి" అని మంత్రిగారు హితవు చెప్పారు.

పంచాయత్ రాజ్ ఉత్సవాల సందర్భంగా 10 వేల పనులు చేపట్టబడ్డాయనీ, వాటిపై 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడ్డాయనీ, పటంచెరూకు గృహనిర్మాణ పథకనిమిత్తం రు. 50,000 లేక లక్ష ప్రత్యేకించబడగలదనీ ప్రకటించుటే గాక సమితి ప్రాంతంలో విద్యుత్తు వసతి కలిగించుటకు ప్రయత్నిస్తానని మంత్రిగారు హామీ యిచ్చారు.

సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, మెదక్ పరిషత్ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి, జిల్లా కలెక్టరుగూడ ఈసమావేశంలో ప్రసంగించారు.

మాజీ ప్రధానికి జరిమానా

వలెట్టా(మాల్టా),నవంబరు 10

మాల్టా మాజీ ప్రధాని డామింటాఫ్‌కు చట్టధిక్కారం చేసి ప్రజల్ని ప్రేరేపిస్తున్న నేరానికి 30 పౌండ్ల జరిమానా విధించడం జరిగింది.

రెండంచుల కత్తిగా నిరుద్యోగసమస్య

ప్రతివారూ ఆఫీసుల్లో ఉద్యోగాలకు ఎగబడకుండా, ఉత్పాదక రంగంవైపు కూడా శ్రద్ధ చూపాలని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవం 10

ప్రతివారూ ఏదో కార్యాలయంలోనే ఉద్యోగాలు లభించాలని ప్రయత్నించడం వెనుకబడిన తనానికి చిహ్నమనీ ఉత్పాదక రంగంలో ఉద్యోగాలకై ముందంజ వేయడానికి అలవాటుపడాలనీ యీవేళ భారత ప్రధాని శ్రీ నెహ్రూ జమియా మిలియా 40వ వార్షికోత్సవ సభను ప్రారంభిస్తూ అన్నారు.

దేశంలోనిరుద్యోగసమస్యనుప్రస్తావించి శ్రీ నెహ్రూ పాత పద్ధతిన చదువులు సాధించినవారు యీనాటి కొత్త తరహాఉద్యోగాలకు పనికిరావడంలేదనీ అందువల్ల దేశంలో ఉద్యోగాలు లేని వారేకాక మనుష్యులుదొరకని ఉద్యోగాలు కూడా ఉన్నాయనీ అన్నారు

ప్రపంచంలో అతివేగవంతమయిన శాస్త్రీయ ప్రగతిని గురించి పేర్కొని ప్రధాని నెహ్రూ మందకొడి తనానికి అలవడిన రాజ్యాలూ మానసికముగా పాత యుగానికి చెందిన రాజ్యాలూ వెనుకబడిపోవడం భాయమని హెచ్చరించారు. అందువల్ల యువతరం వారు అనుకూల సంపద్దస్థితిలోఉండడం నేర్చుకోవాలని ఆయనఉద్బోధించారు.

ఈనాడు విద్యారంగం కృషిమీంతప్రత్యేకమయినదనీ భారీయాంత్రికపథకాలు సాగిస్తున్న మనకు వాటికి పనికి వచ్చే వారిని తయారుచేయగల విద్యారంగం ఏర్పడాలనీ నెహ్రూఅన్నారు.

ఈనాడు దేశంలో 4 న్నర కోట్ల మంది బాలబాలికలు పాఠశాలలకు వెళుతున్నారు. మూడో ప్రణాళికానికి యీ సంఖ్య ఆరున్నర కోట్లవుతుంది. కాని యీ విద్యాధికులసంఖ్య కాదు దేశానికావలసింది, వారుపొందిన విద్య ఎలాంటిదన్న దే ముఖ్యము అని శ్రీ నెహ్రూ అన్నారు.

సమావేశానికి కేంద్ర విద్యాశాఖ నుండి శ్రీమాలిఅధ్యక్షతవహించారు.

కేంద్రవిద్యాశాఖతరపున జమియా మిలియాకు లక్షరూపాయలగ్రాంటును యీసమావేశంలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

కేరళ మూడోప్రణాళిక ముసాయిదా

307 కోట్ల అంచనా ప్లానింగ్ కమిషన్‌చే 180 కోట్లకు తగ్గింపు

న్యూఢిల్లీ, నవం 10

కేరళరాష్ట్రంలో మూడో ప్రణాళిక నిమిత్తం 170 కోట్ల అంచనాను ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది. కేంద్రం తలపెట్టే పథకాలకోసం మరో 10 కోట్లు కేటాయించబడ్డాయి అని యీవేళ కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టంతానుపిళ్ళై చెప్పారు.

అసలు కేరళప్రభుత్వం 307 కోట్ల అంచనాగల ముసాయిదా ప్రణాళికను ప్లానింగ్ కమిషన్‌కు అందజేసి ఉంది.

మూడోప్రణాళికలో భారీ విద్యుత్పరికరాల కర్మాగారం కేరళలో ఏర్పాటుకావచ్చునని శ్రీ తానుపిళ్ళై పేర్కొన్నారు. కొచ్చిన్‌లో రెండో నౌకా నిర్మాణకేంద్రం ఏర్పాటును కూడా శ్రీతానుపిళ్ళై అభ్యర్థించారు

మధుర వీధిలో రు. 1500 గల ఒక స్త్రీ పర్సు అపహరణ

మధుర, నవంబరు 10

శ్రీమతి మహాదేవి అనే స్త్రీ మార్కెట్‌నుండి తిరిగి వస్తుండగా దొంగలు అడ్డగించి రు. 1500 గల పర్సును ఎత్తుకు పోయారు. ఆ పర్సును తీసిన ఇద్దరు యువకుల కొరకు పోలీసులు గాలిస్తున్నారు.

నవంబరు 25న గోవా విమోచన దినం

జరపాలని ఆఫ్రో-ఆసియానమితి పిలుపు: ప్రజలు శ్రద్ధచూపాలని శ్రీమతి రామేశ్వరినెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 10

కైరోలో కేంద్రకార్యస్థానంగల ఆఫ్రో-ఆసియా సమైక్యతా సమితి నవంబరు 25 న "గోవా విమోచన దినోత్సవం"జరపాలని ఆఫ్రికా-ఆసియా దేశాలలోని తమ జాతీయ కమిటీలన్నిటికి విజ్ఞప్తిచేసింది.

ఈసమితికి రెండు ఖండాలలోనూ అనేక దేశాలలో శాఖలున్నవి.

ఆఫ్రో-ఆసియా సమైక్యతా సమితి భారతీయ సంఘాధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ "గోవావిమోచన దినోత్సవం" జరపాలనే సమితి నిర్ణయాన్ని ఒక ప్రకటనలో ఆహ్వానించారు. దేశంలోని సంస్థలు, ప్రజలు గోవా విమోచనానికి మరోసారి దీక్షవహించాలని విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలో పంచవర్ష ప్రణాళికా ప్రదర్శనం

హైద్రాబాద్, నవం 10

మద్రాసులోని ప్రదర్శనలశాఖ తిరుపతిలో యీనెల 12 వ తేదీనుంచి 18వ తేదీవరకూ పంచవర్షప్రణాళికా ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తోంది. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వాయ్‌స్ వెస్లీ స్కూలులో యీ ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది.

తైలవర్ణ పరిశ్రమలో 6000 మందికి పని

కలకత్తా, నవం 10

రిజిష్టర్ చేయబడిన తైలవర్ణ కర్మాగారాల్లో 6000 మంది పనిచేయుచున్నట్లు కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ నిర్వహించిన సర్వేవలన తేలింది. ప్రాథమిక, మాధ్యమిక తరగతుల వరకు చదువుకున్న పెక్కురకు పైపరిశ్రమలో మంచిభవిష్యత్తు ఉంటుంది. 7, 8 సంవత్సరాలు పనిచేసిన తర్వాత అనుభవంపొంది అధికవేతనం పొందుటకుగూడ పెక్కుఅవకాశాలున్నవి.

కో ఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీల జాతీయ ఫెడరేషను

2.86 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలచే స్థాపన

న్యూఢిల్లీ, నవం 10

కో ఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీల జాతీయ ఫెడరేషను నిర్మాణానికి సంబంధించిన లాంఛనాలు పూర్తిఅయినాయి. ఫెడరేషనును త్వరలోనే రిజిష్టరు చేయడం జరుగుతుందని అనుకుంటున్నారు. దేశంలో మొత్తం 24.2 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తికాగా అందులో 2.86 లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తిచేసే 24 కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీలు ఈ ఫెడరేషనును ఏర్పాటు చేసుకున్నాయి. ఫెడరేషను దేశంలోని కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీల నిర్వహణను సమన్వయ పరుస్తుంది; కొత్త కోఆపరేటివ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడంలోను అభివృద్ధి పరచడంలోను తోడ్పడుతుంది. 7 యూనిట్లు 1961 ఏప్రిలునాటికి పని ప్రారంభిస్తాయి; దీనితో సహకార పద్ధతిలో సాలీనా ఉత్పత్తి అయే పంచదార పరిమాణం సుమారు 4 లక్షల టన్నులకు పెరుగుతుంది.

ఫెడరేషనులో అంతర్భాగాలైన ఫ్యాక్టరీలన్నిటికీ సమంజసమైన ప్రాతినిధ్యం లభించేటట్టుగా, జాతీయ ఫెడరేషను నిబంధనావళి రూపొందించబడింది.

ఈ జాతీయ ఫెడరేషనులో రాష్ట్ర ఫెడరేషన్లకుమాండలిక ఫెడరేషన్‌లకు సభ్యత్వం ఇవ్వబడుతుంది. అయిదు లేక అంతకంటేఎక్కువ కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీలు ఉన్న రాష్ట్రాలలో రాష్ట్ర ఫెడరేషన్‌లు ఏర్పాటు చేయబడతాయి. కొన్ని రాష్ట్రాలలో తక్కువ పంచదార ఫ్యాక్టరీలున్నప్పుడు అటువంటి రాష్ట్రాలను కొన్నిటిని కలిపి మాండలిక ఫెడరేషన్లుగా ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర లేదా మాండలిక ఫెడరేషన్‌లు లేని ప్రాంతాలలోని విడి ఫ్యాక్టరీలకు కూడా జాతీయ ఫెడరేషనులో సభ్యత్వం ఇవ్వబడుతుంది.

ముఖ్యంగా సభ్యులిచ్చే వార్షిక చందాలతో ఫెడరేషను నిర్వహించబడుతుంది. కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీలు ఉత్పత్తిచేసే పంచదార పరిమాణాన్నిబట్టి, వార్షిక చందాలు నిర్ణయించబడతాయి. 1957 లో ఆంధ్రప్రదేశ్‌లో ఏటికొప్పాకలో జరిగిన కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీల ద్వితీయ అఖిల భారత చర్చాగోష్ఠి, దేశంలోని కోఆపరేటివ్ పంచదార ఫ్యాక్టరీల కార్యకలాపాలను సమన్వయ పరిచే నిమిత్తం జాతీయ ఫెడరేషను ఏర్పాటు చేయాలని సిఫార్సుచేసిన విషయం పాఠకులు ఎరిగిం 3.

కేంద్ర రెవిన్యూ వసూళ్లు

న్యూఢిల్లీ, నవం 10

1960-61 వ ఆర్థిక సంవత్సరపు మొదటి 6 నెలలలో కేంద్రప్రభుత్వం వసూలు చేసే సుంకాల ద్వారా రు. 866.55 కోట్లు వసూలు అయింది. ఇందులో రు. 74.69 కోట్లు సెప్టెంబరులో వసూలు అయాయి 1959-60వ ఆర్థిక సంవత్సరపు మొదటి 6 నెలలలో రు. 329.49 కోట్లు రెవిన్యూ వసూలుకాగా, 1959 సెప్టెంబరులో రు. 77.60 కోట్లు వసూలు అయాయి.

అభివృద్ధి చెందని దేశాల హర్షం

కెనడీ ఎన్నికవలన ఆఫ్రేషియా దేశాలతో అమెరికా వ్యాపార సంబంధాలుమెరుగుకాగలవట

ఐక్యరాజ్యసమితి, నవం 10

అమెరికా అధ్యక్ష పదవికి కెనెడీ కెన్నడీ ఎన్నుకోబడటంవలన భారతదేశం వంటి అభివృద్ధిచెందని తటస్థ దేశాలతో అమెరికా సంబంధాలు మెరుగుకాగలవని ఆఫ్రో- ఆసియా దౌత్యవర్గాలలో భావించబడుతున్నది.

భారతదేశంవంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం చేయడంలో అమెరికాలోని ఉభయ పార్టీలకు మధ్య విభేదాలు లేవు. సైనిక ఒప్పందాలు కమ్యూనిజానికి కవచం అనే వాదం కూడా యిప్పుడు అంతరించగలదని భావించబడుతున్నది.

లండన్, ప్యారిస్‌ల ద్వారా గాక యికముందు ప్రత్యక్షంగా వాషింగ్టన్‌తో వ్యాపారసంబంధాల్ని నెలకొల్పుకోవాలని ఆఫ్రికా, ఆసియారాజ్యాలు యిప్పుడు సంకల్పిస్తున్నవని ఆ వర్గాలు పేర్కొన్నవి.

శ్రీ ఎ. కె. గోపాలన్ వ్యాఖ్య

భారత లోకసభలోని కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ మంగుళూరునుండి కెన్నడి ఎన్నికపై వ్యాఖ్యానిస్తూ యిది ప్రపంచంలోని శాంతికక్షులవిజయమన్నారు ప్రపంచశాంతిస్థాపనకు అనుకూలంగా వాతావరణంలోని తీవ్రత సడలింపబడవచ్చునని ఆయన ఆశించారు.

జనసంఘనాయకుని ప్రకటన

భారతీయ జనసంఘనాయకుడు శ్రీ అటలబిహారీ వాజపేయి (ఎం.పి-ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు) కెన్నడి ఎన్నికను ఆహ్వానించారు. గతవారంలో శ్రీవాజపాయ్ కెన్నడీని కలిసి మాట్లాడగా ఐదుగు రాజ్యాలకు దీర్ఘకాల ప్రాతిపదికపై అమెరికా సహాయంచేసేందుకు ప్రయత్నిస్తానని కెన్నడీ అన్నాడట.

కెన్నడి ఎన్నికకు అభినందిస్తూ పోప్ ఒక సందేశంపంపాడు.

వచ్చే ఫిబ్రవరిలో పశ్చిమజర్మనీ ఛాన్సెలర్ కోన్రాడ్ అడినోవర్ అమెరికాలో పర్యటించనున్నాడు. అప్పుడు తాను సూతనాధ్యక్షుడు కెన్నడీని కలుస్తానని బాన్‌లో నేడు అడినోవర్ ఒకప్రకటనచేశాడు.

అధికారం మార్చునకు కెన్నడీ సూచించిన ప్రతినిధులతోకలిసి సహకరించడానికి తాను సిద్ధంగాఉన్నట్లు ఐసెన్‌హోవర్ మరోసందేశాన్ని కెన్నడికి పంపాడు

ఘానా ప్రతినిధికి అమెరికా క్షమాపణ

వాషింగ్టన్, నవం 10

అమెరికా ఎన్నికల పద్ధతిని పరిశీలిస్తుండగా పోలీసుల ద్వారా ఇబ్బందులకు గురిఅయిన ఘానా ప్రతినిధి నెక్కికి అమెరికావిదేశాంగశాఖ క్షమాపణ చెప్పుకొన్నది. ఆవార్త తమకు ఎంతో విచారం వెలిబుచ్చినదని విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

ఘానారాయబారి ఈసంఘటనపై అమెరికా ప్రభుత్వానికి నిరసన తెలిపారు.

ఇండియాకు యు. ఎ. ఆర్. విమ్యాం

న్యూఢిల్లీ, నవం 10

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వము ఇండియాకు విమ్యాం అమ్మడానికి సిద్ధముగా ఉన్నట్లు తెలిపింది.

ఈజిప్షియన్ విదేశవాణిజ్యప్రతినిధి ఒకరు త్వరలో చర్చలకై ఢిల్లీకి రానున్నారు.

ఈదేడాది మొదట్లో ఐక్యఅరబ్ రిపబ్లిక్ లక్షటన్ను లవిమ్యాన్ని అమ్మింది. దానికి బదులుగా తేనూరు జనపనార, వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు తప్పించుకుంది.

శుక్రవారం ఉదయం ముఖర్జీ కాయానికి అంత్యక్రియలు

న్యూఢిల్లీ, నవం 10

ఏర్ మార్షల్ ముఖర్జీ భౌతిక కాయం యీరాత్రి కలకత్తా మీదుగా ఢిల్లీకి చేర్చబడింది. రేపు ఉదయం 8-30లకు నిగమ బోధ ఘట్టంలో అంత్యక్రియలు జరుగుతాయి.

ఈరాత్రిఅంతా ఎయిర్‌హౌస్‌లో మృతదేహానికి సైనిక నౌకా వైమానిక శాఖలవారు కాపలా ఉన్నారు. రేపు ఉదయం అంత్యక్రియలు జరిగేప్పుడు 49 జెట్ విమానాలు (ముఖర్జీ వయస్సును సూచించిన సంఖ్య) క్రిందుగా ఎగురుతూ గౌరవవిన్యాసం జరుపుతాయి. రేపంతా పతాకాలు అవనతంగా ఉంచాలని ఆదేశించబడింది

కలకత్తాలో ముఖర్జీతల్లి (80 సంవత్సరాలు) కుమారుని మృతదేహాన్ని చూసి దురపిల్లింది.

పాలంవిమానాశ్రయంలో మృతదేహం చేరగానే రాష్ట్రపతి తరపున పుష్పదామం ఉంచబడింది. తరువాత రక్షణశాఖ ఉపమంత్రులు, జనరల్ తిమ్మయ్య, వైస్ అడ్మిరల్ కటారీ, రక్షణశాఖ కార్యదర్శి శ్రీపుల్లారెడ్డి ఏర్‌ఫోర్స్ తరపున ఏర్ మార్షల్ ఎ.ఎం. ఇంజనీర్ పుష్పదామాలుంచారు. తరువాత సలాంఛనముగా భౌతికకాయం ఏర్ హౌస్‌కు కొంపోబడింది.

రష్యానుండి చమురు పదార్థాల ఎగుమతి

1957 నుండి పెరుగుదల

మాస్కో, నవంబర్ 10

సోవియట్ యూనియన్ నుండి చమురు, చమురు పదార్థాల ఎగుమతులు 1957 నుండి బాగా ఎక్కువయినవని టాస్ వార్తాసంస్థ ఒకపత్రికా వార్తను ప్రసారం చేసింది

పెట్రోలు, కిరసనాయిల్ మున్నగునవి జపాన్, క్యూబా, బ్రజిల్, ఇండియా, ఘానా, గినియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది.

ఇంకా ఇటలీ, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీలతో కూడ దీర్ఘకాలిక వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోబడినవి.

నేతాజి కూతురు అనిత ఢిల్లీరాక

డిసెంబరు 3వ వారంలో

కలకత్తా, నవం 10

నేతాజి సుభాస్ చంద్రబోస్ కూతురు అనిత డిసెంబర్ మూడవ వారంలో వియన్నానుండి భారత దేశానికి వస్తున్నది.

అనిత ఢిల్లీలోఉండే మూడురోజులు ప్రధానినెహ్రూ అతిథిగా ఉంటుంది. ఆతర్వాత కలకత్తాకు వెళ్లనుంది.

5 మాసాల్లో 137 లక్షలు

విలువచేసే కాలిబోళ్ళ ఎగుమతి

కలకత్తా, నవం 10

భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన పాదరక్షలకు విదేశాలలో పెద్దపీట ప్రాముఖ్యం లభించింది. 1960 ఆగస్టులో రు. 23 లక్షల విలువగల పాదరక్షలు ఎగుమతి చేయబడినవి ఆగస్టు 1959 లో రు. 16లక్షలుమాత్రమే ఈ సంవత్సరము మొదటి 5 మాసాల్లో రు. 137 కోట్ల విలువగల పాదరక్షలు ఎగుమతి అయ్యాయి.

డబుల్ కాంబినేషన్‌తో నాటక ప్రదర్శనము

12-11-60 రాత్రి 10-00 గంటకు శనివారం

హైద్రాబాదు గాంధీభవన్ హాలులో

అబ్బూర్ బ్రదర్స్‌వారి: **కురుక్షేత్రం**

రేట్లు: 10-00, 5-00, 3-00.

గమనిక:- 11-11-1960 తేది ఉదయంనుండి నాంపల్లి స్టేషన్ రోడ్డు [illegible] రెడ్డి మిలటరీహోటల్ లోను, గాంధీభవన్ హాలు 12-11-60 ఉదయంనుండి టికెట్లు అమ్మబడును

తాలూకా జగిత్యాల

డిప్టీ కలెక్టరుగారు

అభిప్రాయము 20-2-57 వ తేదీ డాక్టర్ లుఖ్మాన్ నేత్ర చికిత్సా నిపుణునితో వా కంటి పరీక్ష చేయించి ఒక కంటిజోడు తీసుకొని వారి ప్రఖ్యాత పనితనమును రుజువుచేసికొని, వెలలో కూడా ఎలాటి మోసంలేదని గ్రహించితిని. వీరిపేరూం "జనతాఆప్టిష్యన్స్" నిజాంపాహిరోడ్ వంటి మంచి పోట. వీరి యే ర్పాట్లు బహు బాగుగా నున్నవి. డాక్టర్ గారు చాలా దినములనుండి నేత్రరోగుల సేవ చేయుచున్నారు. వీరి ప్రఖ్యాతి దిన దినము అధికమగుచున్నది. ఇందుకు వీరిఅనుభవము, నైపుణ్యము మరియు కార్యదక్షతలే కారణము.

తేది. 20-6-57

మౌలాలివద్దకుష్ఠురోగుల పునరావాస కేంద్రం

ప్రతిపాదనకు కార్పొరేషన్ ఆమోదం

హైదరాబాద్, నవంబర్ 10

కుష్ఠువ్యాధి గ్రస్తులకై మౌలాలి కేంద్రంలో స్థాపించబడే పునరావాస కేంద్రానికి ఆయ్యేఖర్చులో సగము కార్పొరేషన్ భరించాలని మిగతా నగర రాష్ట్రప్రభుత్వం భరించగలదన్న ప్రతిపాదనను హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అంగీకరించినది. అలే ఈకేంద్రం రాష్ట్రప్రభుత్వ కంట్రోలులో ఉండాలన్న ప్రతిపాదనకు మున్సిపాలిటీ సుముఖంగాలేదు. కుష్ఠు రోగుల పునరావాస కేంద్రం నిర్వహణకు ఒక బోర్డును ఏర్పాటుచేయాలని దీనికి కార్యదర్శిగా ఉండే కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ మినహా మిగతా సభ్యుల ప్రభుత్వం మరియు కార్పొరేషన్ నామినేట్ చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటి ఒక ప్రతిపాదనను చేసినది.

ఆర్.టి.సి.ఉద్యోగుల డిమాండ్లు

యూనియన్ కేంద్రకమిటీ సమావేశము

హైదరాబాద్, నవంబర్ 10

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు దీర్ఘకాలంగా ఉద్యోగుల డిమాండ్ల కొన్నింటిని అవరిష్కృతంగా ఉంచారని అవిషయమై పరిశీలించుటకు ఆర్.టి.సి. ఉద్యోగుల సంఘ. కేంద్ర కమిటి ఈనెల 17 వ తేదిన సమావేశం అవుతున్నది

మొన్న జరిగిన యూనియన్ సెక్రెటేరియట్ సమావేశంలో ఆర్.టి.సి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో జరిగిన సంప్రదింపుల వివరాల యూనియన్ ప్రధానకార్యదర్శి ఎం.ఎల్.అంజయ్య తెలిపారు.

అమెరికానుండి 15కోట్ల డాలర్ల సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 10

యునైటెడ్ స్టేట్స్ అభివృద్ధిఋణ నిధి క్రింద భారత దేశమునకు 150,000,000డాలర్లు అమెరికా నుండి సహాయం లభించగలదని తెలియుచున్నది. జలవిద్యుత్తు, ఎరువుఫ్యాక్టరీలు [illegible]దలగు పథకాలకు యింకా అవసరమున్న సహాయాన్ని గూర్చి అభివృద్ధి ఋణ నిధి అధికారులు వివరంగా చర్చించారు. ఈ పథకాలన్నీ తృతీయ ప్రణాళికా కాలములో పని నారంభిస్తాయి. యునైటెడ్ స్టేట్స్ ఎగుమతి దిగుమతి మదుపు (బ్యాంక్) 50,000,000డాలర్లు కొత్తఋణమును భారతదేశమునకు అందజేయుటకు యోచిస్తున్నదట.

మార్చి 61 లో వాషింగ్టన్ లో "భారతదేశమునకు సహాయము" అను క్లబ్ సమావేశము జరిపిన పిమ్మట ఎంత సహాయంచేసిది విదితమౌతుంది భారత దేశమునకు సహాయపడాలని కుతూహలపడుచున్న ఫ్రాంస్, ఇటలీ, నెదర్‌లాండ్స్ దేశాలు యీ సమావేశంలో పాల్గొంటాయట.

భారత దేశాన్ని దర్శించి [illegible] ఎలిజబెత్ రాణి చేసే [illegible] ప్రకటనలు

న్యూఢిల్లీ, నవంబర్ 10

భారతదేశమును దర్శించు సందర్భమున రాణి ఎలిజబెత్ రాజధానిలో రెండు మార్లు చర్చికి వెళుతుండట రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ గూడ ఆమెవెంట చర్చికి వెళ్లగలరు ఐసెన్‌హోవర్ మన దేశానికి వచ్చినపుడు రాష్ట్రపతి మొదటివ్యాయం చర్చికి వెళ్ళారు. రాష్ట్రపతి భవనమందు పాన గల రిసెప్షన్ చర్చిని ఆదివారం, పాతఢిల్లీ కాశ్మీరీ గేట్ వద్దగల సెంట్ జేమ్స్ చర్చిని ఆమె సందర్శిస్తుందట.

కార్యవారి సం॥ కార్తిక బ॥ అష్టమి పూర్తి. ఆశ్లేష రా 8-34 వ 8-2 మొ: 4-49 వరకు (శాలివాహన శకము: 20-8-1882) 1960 నవంబరు 11 శుక్రవారము

"అలుక గూరిమి ఫలదంబు లగుచు నుండఁ గృత్యములఁ దానెఱుంగుచు నిత్య విధుల నాయములును వ్యయంబులు నరసి కోశ సంపదలు గాంచి యునికి రాజన్యుగుణము."

- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. -35280

1960 నవంబరు 11

శుక్రవారము

అమెరికా అధ్యక్షుని ఎన్నిక

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్ష పదవికి మొన్న మంగళవారము నాడు యెన్నిక జరిగి, ఫలితాలు ప్రకటితమైనవి. ఇందుకు సంబంధించిన వివరాలన్నియును పత్రికలలో ప్రకటించబడినవి. కొంతకాలము నుండి యీ యెన్నికకు ప్రపంచ రాజకీయ వర్గాలలో అత్యంత ప్రాధాన్యము యీయబడుచుండెను. అందుచేతనే ప్రపంచములోని అన్నిరాజ్యాలు యీ యెన్నిక ఫలితము కొరకు కుతూహలముతో నిరీక్షించినవి. ఈ విధముగా యెన్నుకొనబడిన నూతనాధ్యక్షులు జనవరి నెలలో పదవీ స్వీకారము గావించగలరు. అప్పటి వరకు ప్రస్తుత అధ్యక్షులైన ఐసెన్‌హోవరుగారే అధ్యక్షభారమును వహించగలరు. అనగా, యీ ఆరువారాలలో అమెరికా ప్రభుత్వము ముఖ్యమైన నిర్ణయాలను యేమియును చేయదన్నమాట.

ఈ సారి యెన్నుకోబడిన అధ్యక్షులు మిస్టర్ కెన్నడీ డెమోక్రాటిక్ పక్షానికి చెందినవారై యున్నారు. అమెరికాలో ముఖ్యరాజకీయ పక్షాలు రెండు. మొదటిది: రిపబ్లిక్ పక్షము; రెండవది: డెమోక్రాటిక్ పక్షము. పూర్వాధ్యక్షులైన రూజ్వెల్టు ట్రూమన్‌లు డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధులుగా అధ్యక్షపదవికి యెన్నికయై యుండిరి. మిస్టర్ ట్రూమన్ తరువాత మిస్టర్ ఐసెన్‌హోవరు రిపబ్లిక్ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడి, డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధిని ఓడించి, అధ్యక్షపదవిని స్వీకరించి యుండిరి. మిస్టర్ ఐసెన్‌హోవరు రెండుపర్యాయములు అధ్యక్షులుగా యెన్నికయై, సుమారు యెనిమిది సంవత్సరాలు యీ బాధ్యతను నిర్వహించియుండిరి. ఎనిమిది సంవత్సరాల తరువాత తిరిగి డెమోక్రాటిక్ పార్టీ ప్రతినిధి యీసారి అధ్యక్షులుగా యెన్నికయ గుట గమనించదగిన విశేషము. మిస్టర్ ఐసెన్‌హోవరు గడచినపర్యాయము మిస్టరు ఆడ్లాయి స్టీవెన్‌సన్ వంటి మేధావిని, ఉదారభావ పూరితుని ఓడించియుండిరి. అమెరికాలో వ్యక్తిగతముగా మిస్టర్ ఐసెన్‌హోవరు ఈ అదరాభిమానాలు గలవు. ఆ అదరాభిమానాలే ఆయన రెండుపర్యాయములు యెన్నుకొనబడుటకు ప్రధానకారణములైనవి. ఈసారి యెన్నికలో మిస్టర్ ఐసెన్‌హోవరు స్వయముగా బలపరచిన అభ్యర్థి మిస్టర్ నిక్సన్ రిపబ్లికన్ పార్టీ ప్రతినిధిగా పోటీచేసి ఓడిపోయినారు. ఈ విశేషము గమనించదగి యున్నది.

నూతనాధ్యక్షులుగా యెన్నుకోబడిన మిస్టర్ కెన్నడీ యువకులు. వారి వయసు నలుబది మూడు మాత్రమే. అంతేకాదు. ఆయన రోమన్ క్యాథలిక్ కూడ అమెరికాలో రోమన్ క్యాథలిక్ మతశాఖకు చెందిన వ్యక్తి అధ్యక్షుడగుట యిదియే ప్రథమపర్యాయము. ఇందుకు తోడుగా ఆయన ఐరిష్ కుటుంబానికి చెందినవారు. మిస్టర్ కెన్నడీకి నీగ్రోవోట్లు అత్యధికముగా వచ్చినట్లు తెలియుచున్నవి. ఈ విధముగా మిస్టర్ కెన్నడీ యెన్నిక అనేక విధాలుగా విశిష్టమైనదిగా నున్నది.

మిస్టర్ కెన్నడీ తన విజయవార్త తెలిసిన తరువాత చేసిన ప్రకటన ప్రకారము తాము కృచ్ఛ్రేవుతో చర్చలకు సిద్ధముగా నున్నామనియు, కాని మిస్టర్ కృచ్ఛేవ్ సుహృద్భావముతో వ్యవహరించగలమని హామీ నీయవలసి యుండుననియు, ఫార్మోజా, బెర్లిన్ సమస్యలపైన ప్రభుత్వ విధానములో మార్పు యేమియును ఉండదనియును తెలిపినారు. ఈ విధముగా మిస్టర్ కెన్నడీ అనుసరించదలచిన విధానము యొక్క స్వరూపము కొంత వెల్లడి చేయబడినది. మిస్టర్ కెన్నడీ యెన్నికపట్ల ఢిల్లీ రాజకీయవర్గాలు తృప్తిని వెల్లడించినవి. భారత దేశములోని రాజకీయ పక్షాల ప్రతినిధులు చాలమంది ఈ యెన్నికను హర్షించినారు. ఇందుకు కారణము మిస్టర్ కెన్నడీ స్నేహపాత్రుడే గాక, ఇండియాకు అమెరికా యిచ్చు దీర్ఘకాల భారీ ఋణ సహాయ పథకమును గట్టిగా బలపరచుటయే నని చెప్పవచ్చును. మిస్టర్ కెన్నడీ పదవిలోనుండు కాలమున ఇండియా, అమెరికాల మధ్య స్నేహసంబంధాలు యితోధికముగా వర్ధిల్లగలవని ఆశించుచున్నాము.

విషభోజనం వలన 8 మంది మరణం

త్రిచూర్, నవం 10

పజపూర్‌లో ఆహారంలో విషంకలపడంవలన గతరాత్రి మరోముగ్గురు చనిపోవటంతో మొత్తం మృతుల సంఖ్య 8కి పెరిగింది.

కున్నంకులం వెడకంచరి అనుపత్నిలలో సుమారు మూడువందలమంది ఆహారంలో విషంకలసిన చిప్పాలు తినడగా వారికి చికిత్సచేయడం జరిగింది. అందులో 15మంది పరిస్థితి తీవ్రంగా ఉంది.

కేరళ రిసెన్యూ మంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్ ఈ అనుపత్నిని సందర్శించి వారినిచూశారు.

వారిలో కొందరిపొట్టలోని పదార్థాన్ని పరీక్షలనుకు త్రివేంద్రం పంపినట్లు కలక్టర్ అన్నారు. సోమవారం రాత్రి పజాపూర్ లో ఒకవిందు అనంతరం యిలాజరిగింది

అయూబ్‌ఖాన్‌తో నాసర్ చర్చలు

కైరో, నవం 9

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్‌లు గతరాత్రి రెండుగంటలపాటు చర్చలు జరిపారు- ఇదివారి మూడవ సమావేశం- ఉభయ దేశాల వ్యాపారాభివృద్ధి. సాంస్కృతిక వ్యవహారాలపై వారు చర్చించారని తెలుస్తున్నది-

అయూబ్‌ఖాన్ పదురోజుల అధికార పర్యటన అనంతరం అధికార ప్రకటన వెలువడుతుంది.

భూసంస్కరణలకన్నా భూదానం జయప్రదమైంది

సర్వోదయ సమ్మేళనంలో శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ఉద్ఘాటన

హైద్రాబాద్, నవంబర్ 10

ఆచార్య వినోబాభావే ప్రతిపాదించిన భూదానోద్యమం సాధించిన ఫలితాలబట్టిభూ సంస్కరణలకన్నా ఇదే ఉత్తమమైనదనిచెప్పవచ్చునని నాగార్జునసాగర్ విజయపురిలో జరిగిన మూడవ సర్వోదయ సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తూ శ్రీఉమ్మెత్తల కేశవరావు గారు పేర్కొన్నారు.

ఈసమ్మేళనాన్ని లోకసభ స్పీకర్ శ్రీఅనంతశయనం అయ్యంగార్ ప్రారంభించారు.

భూదాన ఉద్యమంద్వారా పూర్తి దేశంలో ఇప్పటివరకు 45 లక్షల ఎకరాలు సేకరించబడినవని ఆంధ్రప్రదేశ్‌లో సేకరించబడిన భూమి 2 లక్షలని ఇది 20 వేల మంది భూములులేని కుటుంబాలకు పంచబడినదని శ్రీకేశవరావుగారు తెలిపారు. దేశంలోఉన్న లక్షలాది భూములులేనివారిని దృష్టిలోనికి తీసుకొన్న భూదానంవల్ల సేకరించబడిన భూమి కొద్దియేనని కాని భూసంస్కరణల ప్రగతిలో పోల్చిచూచిన భూదానంవల్లనే ఎక్కువ ప్రయోజనం సిద్ధించినదని చెప్పవచ్చునని అన్నారు వీరు."ఇంకాభూసంస్కరణలకు సంబంధించిన శాసనాలు పెక్కురాష్ట్రాలలో చేయబడలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ఎకరంభూమి గూడా భూములులేనివారికి లభించలేదు."అని శ్రీకేశవరావుగారు సూచించారు.

ఇంకా వీరు ఇలా తెలిపారు:-

గ్రామదానంవల్ల భూదానము సంపూర్ణ వికసనాన్ని పొందింది దేశీయులకు ప్రజాస్వామ్యంలోసంపూర్ణ విశ్వాసం ఉన్నది. రెండు మార్లు జనరల్ ఎన్నికలు జరిగినవి. మూడవ ఎన్నికలకై దేశంసన్నద్ధమవుతున్నది. కాని పార్టీ రాజకీయాలు వైషమ్యాలవల్ల వాతావరణము కలుషితంగా ఉన్నది. ఓటువేసినంత మాత్రాన తమ బాధ్యత పూర్తిఅవుతుందని ప్రజలు భావిస్తున్నారు శాసనసభలకు ఎన్నికయిన అభ్యర్థులు గూర్పు తత్వాలపెంచుతున్నారు. ప్రభుత్వ దైనందిన వ్యవహారాలలో వీరి జోక్యం పెరుగుతున్నది. కులతత్వాలు ప్రాంతీయతత్వాలు తగ్గలేదు.

ఈపరిస్థితులనన్నింటిని సరిదిద్దడానికై సర్వోదయ కార్యకర్తలు చేయవని చాలా ఉన్నది. పరిపాలనా వికేంద్రీకరణ పేరుతో కొందరికేతలలోనే అధికారం కేంద్రీకరించబడుతున్నది. పంచాయతీ సమితులకు ఎం.ఎల్.ఎ. లు ఎం ఎల్.సి. లు అధ్యక్షులుగా ఉన్నారు. ఈవిధంగా ఉండగూడదు. వీరిని రాజకీయాలనుండి దూరంగా ఉంచాలి. పంచాయతీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడాలి.

ప్రజాసాహిత్యానికి ప్రోత్సాహం

7వపోటీ ఫలితాలను అనుసరించి బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, నవం 10

"ప్రజా సాహిత్యానికి ప్రోత్సాహము" అనే భారత ప్రభుత్వ పథకం క్రింద కొత్తగా అక్షరాస్యులైనవారికి అనువైన పుస్తకాల రచనలో 7 వ పోటీ ఫలితాలనుబట్టి ఆయాభారతీయ భాషలలో కొన్ని పుస్తకాలు వ్రాతప్రతులు వ్రాసిన రచయితలకు అయిదేసి వందల రూపాయల బహుమతులు ముప్పై ఎనిమిదింటిని ఇచ్చినట్లు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది-

ఒరియా పుస్తకాల విషయాలపోటీ ఫలితాన్ని దరిమిలాను ప్రకటిస్తారు- ఒరియా పుస్తకాలకు రెండు బహుమతులు ఇవ్వబడతాయి-

తెలుగులో ఈ క్రింది పుస్తకాలకు బహుమతులు ఇవ్వడం జరిగింది: ఆవ్యాధువులు-రచన: సామ్రాజ్యం శ్రీనివాసరావు, చెట్టుచేమ-రచన: శ్రీ టి-రామచంద్రరావు, నవీన వ్యవసాయము-రచన: బులుసు వెంకటసుబ్బారావు-

వివిధ భాషలలో మొత్తం 33పుస్తకాలకు, వ్రాతప్రతులకు బహుమతిచ్చారు; అందులో మళ్ళీ అయిదు ఉత్కృష్టమైన పుస్తకాలను ఎంచుకొని, తలా రూ- 500 అదనపు బహుమతులు ఇస్తారు- ఇందు నిమిత్తం ఇప్పుడు బహుమతులు పొందిన పుస్తకాల వ్రాతప్రతుల రచయితలు వాటి ఇంగ్లీషు అనువాదాలను కేంద్రవిద్యా మంత్రిత్వశాఖకు పంపవచ్చును- ఈ అదనపు బహుమతులు 1961 ఫిబ్రవరిలో లేదా మార్చిలో ప్రకటించబడతాయి-

గద్వాల వార్తలు

ఆయుర్వేద వైద్యుని అస్తమయం

(మా.వి)

గద్వాల, నవం 10

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి మహాబూబునగర శాఖాధ్యక్షులు వైద్యరాజ శ్రీ వల్లూరి కృష్ణశర్మగారు అస్తమించిన సందర్భంలో గద్వాలలోని అమృతాయుర్వేద విజ్ఞాన మండలి సభ్యులు శ్రీ రామకృష్ణ ఆయుర్వేదాశ్రమం (గద్వాల) లో సంతాపసభ చేసినారు. శ్రీ కృష్ణశర్మగారు అధ్యక్షులుగా వుండి జిల్లాలో ఆయుర్వేదానికి చేసిన సేవలకు జోహార్లర్పిస్తూ ఆత్మశాంతికై భగవత్ప్రార్థన గావించినారు. గద్వాలలోని పలువురు ఆయుర్వేద వైద్యులు పాల్గొన్నారు.

నవంబరు రెండవ తేదినాడు గద్వాల తాలూకాలోని ఉప్పేరు గ్రామంలో ఉప్పేరు పంచాయతీ కమిటి పక్షమున శ్రమదాన కార్యక్రమాలు నిర్వహింపబడినవి. గ్రామంలోని దాదాపు నూరుమంది స్త్రీ పురుషులు ఉచ్ర శ్రమదానంలో పాల్గొని రెండు ఫర్లాంగుల మేరకు రోడ్డు నిర్మాణము గావించినారు. గ్రామమామీదుగా వుండిన కందకము నిరుపయోగమని భావించి దానిని మూసివేసి రోడ్డు నిర్మాణము గావించుట వలన ఆ కందకములోని నిలువ మురికి నీటివలన బాధించే దోమలూ యీగల బాధలూ దుర్గంధము గ్రామ ప్రజలకు తప్పినవి. ఈ కార్యక్రమాలలో కమిటి సభ్యులూ, ఉప సర్పంచు పాల్గొనినారు.

గద్వాలలోని కళాశాల ప్రగతి నిత్య నూతనంగా పరుగిడుచున్నది. కళాశాల అధ్యాపక బృందం మూ ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణ మూర్తిగారలు కళాశాలను తమ స్వంత సంస్థగా భావించి అహరహములూ విద్యార్థులకు బోధనావ్యవహారములు చూచుకొనుచున్నారు. ఇంతవరకు యీ కళాశాల అధ్యాపక వర్గంపైన గద్వాలలోని రాజకీయాలు ప్రభావితం గాలేదు. కేవలం రాజకీయ ఉపజీవుల కార్యదర్శిత్వ పర్యవేక్షణాదులుండినా వైజ్ఞానిక అధ్యాపక బృందం పై పనిచేయకున్నది. కార్యదర్శి వర్గంవారు యీ కళాశాల ఆచార్య బృందమును వశం చేసుకొనుటకు రావణబ్రహ్మ తపస్సు చేస్తున్నారు కాని ఫలించడంలేదు. స్థానికములో వుండినా కళాశాల కమిటి సభ్యులైనవారికి కళాశాల సంబంధ కార్యక్రమాల్లో జరిగే వ్యవహారాలు వర్తమానాలైనా వుండడం లేదనీ కార్యదర్శి వర్గైరాలు చేయునవి మంచివైనా కూడ కమిటి సభ్యులకు వర్తమానమైన వుంచడం ప్రజాస్వామిక ధర్మంకదా? అని ఒక సభ్యుడు మా విలేఖరితో అన్నాడు. గత మాసమునకు పూర్వం కొందరు మంత్రులు వచ్చిన సందర్భంలో వారిని కళాశాలకు కార్యదర్శి ఆహ్వానించి గౌరవించి జరిపిన కార్యక్రమాలకు ఆనాడు స్థానికంలో వుండినా కాలేజి కమిటి సభ్యులు శాసనసభ్యులూ అయిన శ్రీ డి. కె. సత్యారెడ్డి, కాలేజి కమిటి సభ్యులూ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గట్టు నర్సింహయ్య గుప్తావగైరాలకు ఆ వర్తమానమే లేదని తెలిసినది. స్థానికంలోని యీ రాజకీయ వాదులు తాము ముసుగులో కార్యక్రమాలు జరుపుకొని స్థానిక పత్రికా రచయితలకు తెలియకుండా హైద్రాబాదు వెళ్ళి అక్కడి విలేఖరిద్వారా ప్రకటించడం మామూలు. వారికి ఇక్కడి విలేఖరులు తాళం గొట్టనందున.

బాలికను చెరచిన నేరం మోపబడిన సబిన్‌స్పెక్టర్ విడుదల

అంబాలా, నవం 10

చండీఘర్‌కు చెందిన ఒక 16 ఏండ్ల బాలికను 1959 ఏప్రిల్ 8 న అపహరించి ఆమెకు మానభంగం చేశాంనని ఆరోపణపై అరెస్టుచేయబడిన ముగురు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌లు -- ఇందర్ సింగ్ బెడి, విషంబర్ సింగ్, హాస్యాన్‌కుమార్ -- అదనపు సెషన్స్ జడ్జి శ్రీ లూంబాచే విడుదల చేయబడినారు.

ఆ బాలికకు కూడ వీరితో వెళ్ళడం యిష్టం ఉన్న ట్లే కనబడుతున్నదని వాస్తవిక్యూషన్ కథనాన్ని నిరాకరిస్తూ జడ్జి అన్నారు.

కుల ప్రాతిపదికపై ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం అసమంజసం

మేడ్చల్‌లో జరిగిన సన్మాన సభలో ఉపముఖ్యమంత్రి ఉద్ఘాటన

(ప్రై.వి.)

హైద్రాబాద్, నవంబర్ 10

మేడ్చల్ తాలూకా కాంగ్రెస్ సంఘాధ్యక్షుడైన టవున్ మునిసిపాలిటి ఆవరణలో ఏర్పాటు చేయబడిన సన్మానసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. విరంగారెడ్డి రైతులు తమ పిరికితనాన్ని వీడి అధికారులనుండి కలుగుచున్న యిబ్బందులను తన దృష్టికి తెచ్చిన నత్వర చర్యలను గైకొనగలమనియు, తమ పర్యటన స్వయంగా వారి కష్టసుఖాలను తెలుసుకొనుటకుద్దేశింప బడినదని ప్రకటించారు. గ్రామ పంచాయతులను పటిష్ఠం చేయుటకు ప్రజలు పూనుకొని గ్రామ రాజ్య స్థాపనకు దోహదం చెయ్యాలనియు, ప్రజలిచ్చు పన్నులపైనే ప్రజా సంక్షేమ కార్యకలాపాలు ఆధారపడి యున్నందున మున్ముందు ఎక్కువ పన్నులు యిచ్చుటకు ప్రజలు సంసిద్ధం కావాలని కోరారు. నమితులు, పరిషత్తులు సమర్థవంతముగా పనిచేయాలంటే వాటిని నిర్వహిస్తున్న ఉద్యోగేతరులకు, అధ్యక్షులతో సహకరించు పరిపాలనా శిక్షణత్యావశ్యకమని వక్కాణించారు. సౌత్ సండీలు, నీరడీల జీతాల పెంపకం ప్రభుత్వ దృష్టిలో నున్నదని శ్రీ రంగారెడ్డి వెల్లడించారు. హరిజనులు కుల ప్రాతిపదికపై కోరుచున్న ప్రభుత్వ సహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ, యీ అలవాటు సవర్ణులకు హరిజనులకు మధ్య పెద్దగోడను భవిష్యత్తులో సృష్టించగలదనియు, కుల ప్రాతిపదికపైగాక దారిద్ర్యం ప్రాతిపదికపైననే ప్రభుత్వ సహాయాన్ని అర్థించడం సమంజసం కాగలదని హితవు యిచ్చారు. హరిజనులలో "మాల" "మాదిక" భేదములను నిర్మూలించుటకు హరిజన నాయకులు తీవ్రకృషి చేయాలని సూచించారు. పన్నుల మాఫీ విషయం ఉపముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, వంట బొత్తిగ పండని రైతులు మాఫీ అడిగితే ప్రభుత్వం సానుభూతి చూపగలదు కాని, పండినవాళ్ళు అడగడం శోచనీయ మన్నారు. తాలూకాగ్రామాల మార్పిడి విషయంలో పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ప్రభుత్వం సుముఖమేనని తెలియజేశారు.

బహిరంగ సభకు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ భోజరెడ్డి అధ్యక్షత వహించారు. టవున్ మునిసిపాలిటి, తరపున తాలూకా కాంగ్రెస్, గ్రామ పంచాయతీలు, గ్రామ కాంగ్రెస్ సంఘాల తరపున సన్మాన పత్రాలూ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్. వెంకట్రామారెడ్డి సమర్పించారు. సన్మాన పత్రంలో హైద్రాబాదుజిల్లా మొత్తం రాష్ట్రంలో మిక్కిలి వెనుకబడియున్న జిల్లా యనియు, కావులు. విద్యుచ్ఛక్తి, రోడ్ల సౌకర్యార్థం జిల్లా ప్రజలకు సత్వరం కలుగచెయ్యాలని 5 కోట్ల ఖర్చు అగునని తెలియజేయబడినది.

మేడ్చల్ ప్రభుత్వ బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలను తెలంగాణా పోస్టుగ్రాడ్యుయేటు బేసిక్ ట్రెయినింగ్ కళాశాలగ "అప్‌గ్రేడ్" చేయవలెనని విజ్ఞప్తి చేయబడినది.

ఉపముఖ్య మంత్రికి స్వాగతమిచ్చుటకు ఉదయంనుండి వందలాది గ్రామస్థులు తాలూకాలోని వివిధ గ్రామములనుండి విచ్చేసిరి. ముఖ్యమంత్రికి గ్రామ తటాకపు పరిసరములలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి, జిల్లా పరిషత్తు చైర్మన్ డా॥ లక్ష్మీనరసయ్య, జిల్లా కలెక్టరు శ్రీ కె. వాసుదేవరావు, డెప్యూటి కలెక్టర్ శ్రీ నళ్ళ, శ్రీ వి. రామారావు, ఎం. ఎల్. ఏ. సమితి అధ్యక్షులు శ్రీ సి. వెంకట్రామారెడ్డి, తహశీల్దార్ శ్రీ డి. వి. ప్రసాద్, వి. డి. ఓ. శ్రీ వేదాంతం, యితర ఉద్యోగులు, కాంగ్రెస్ కార్యకర్తలు రంగారెడ్డిని పుష్పమాలాలంకృతులను చేసిరి. శ్రీ అరిగరామస్వామి, శ్రీ భోజరెడ్డి ఉపముఖ్యమంత్రి వెంటనుండిరి. మంగళ వాద్యములతో, అలంకరింపబడిన రెండెడ్లబండ్లు, మోటారు శకటములు, బాలభటస్వచ్ఛంద సేవకులతో, జై జై నినాదములతో గ్రామములోని ప్రధాన వీధులలో శ్రీ రంగారెడ్డి ఊరేగింపబడినారు. టౌన్‌హాలు వద్ద జరిగిన బహిరంగసభలో శ్రీ వి. రామారావు, శ్రీ రంగారెడ్డి అరుంధతి దేశమనను. గుణగణాలను ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి దియాజకవర్గమైన మేడ్చల్ తాలూకా అభివృద్ధివట్ల వారు ప్రత్యేక శ్రద్ధ గైకొనగలరని ఆశించారు.

సాయంత్రం ప్రభుత్వ బేసిక్ శిక్షణాలయములో శ్రీ రంగారెడ్డి విద్యాశాఖచే ఏర్పాటు చేయబడిన సాంఘిక విద్యా కార్యకర్తల శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం తెలిపారు. సాంఘిక విద్యాశాఖ సాంస్కృతిక నిర్వాహకులు శ్రీ కె. హనుమాన్ శిబిరపు లక్ష్యాలు, కార్యక్రమాలను వివరించారు- ఉపాధ్యాయ విద్యార్థుల సర్వోదయ ప్రాధాన్యతలో కార్యక్రమం ప్రారంభమైంది- పాఠశాలచేతి పనుల విభాగములో విద్యార్థులచే తయారు చేయబడ్డ గాంధీప్రతిమ, దేనేత హ్యాండ్ బ్యాగ్ శ్రీ రంగారెడ్డికి బహూకరింపబడింది- పాఠశాలలో లెక్చరర్ శ్రీ -- రాధాకృష్ణమూర్తి కృతజ్ఞతాభివందనము అర్పించారు- ప్రారంభోత్సవమునకు శ్రీ భోజరెడ్డి డాక్టర్ లక్ష్మీనరసయ్య, శ్రీ కె- వాసుదేవరావు, శ్రీ నళ్ళ, శ్రీ వి- రామారావు, శ్రీ [illegible] - వెంకట్రామారెడ్డి ప్రభృతులు విచ్చేశారు.

భావనగరు కాంగ్రెసు మహాసభ ఏర్పాట్లు

తక్కువ ఖర్చుతో, తేలిక పద్ధతిలో జరుగుతున్నట్లు పి.సి.సి. అధ్యక్షుని వివరణ

అహ్మదాబాద్, నవం 10

వచ్చే జనవరి మొదటి వారంలో భావనగర్ సమీపములోని సర్దార్‌నగర్‌లో జరిగే 66 వ కాంగ్రెసు మహాసభకు నిర్మాణము, ఆహారం విషయమై తేలిక యేర్పాట్లు జరుగుతాయి. పొదుపు చర్యలు గైకొంటారు.

28 సంవత్సరాల తరువాత గుజరాత్‌లో అఖిల భారత కాంగ్రెసు కమిటి మహాసభ జరుగుతున్నది. భావనగర్ పూర్వసంస్థాన ప్రాంతం.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ఆహ్వానసంఘాధ్యక్షుడుఅయిన శ్రీ ఠాకూర్‌భాయ్ దేశాయ్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ ప్రతినిధుల నివాసానికై వెదుళ్ళతో, మట్టితో వర్ణశాలలు నిర్మించబడుతాయన్నారు. దంపుడు బియ్యం వాడబడుతాయి. 15వేలమందికి వసతి సౌకర్యాలు యేర్పాటు చేస్తున్నారు.

మహాసభల యేర్పాట్లకై 17 ఉప సంఘాలు చురుకుగా పనిచేస్తున్నవని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు జనవరి 2న ఇక్కడికి వస్తారు. ఆయనకు సలాంఘనముగా స్వాగతమిచ్చి 66 ఎడ్లజతల బండిలో ఊరేగించడానికి సంకల్పించారు.

ప్రధానిజవహర్లాల్ జనవరి 8వ అక్కడికి వస్తారు. కేంద్ర వాణిజ్య-పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి డిసెంబర్ 26 న యిక్కడికి వచ్చి 70 ఎకరాల భూమిలో ఖాదీ గ్రామ పరిశ్రమల ప్రదర్శనాన్ని నిర్వహిస్తారు.

గాంధీజీ ప్రభృతుల పేర్లతో జానపద కళ, గ్రామ పరిశ్రమలు, భూదానము మున్నగు వాటికి ఆరుకుటీరాలు ఉంటాయి.

రాష్ట్రంలో వేరుశనగ పంట

హైద్రాబాద్, నవంబర్ 10

శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, మహబూబ్‌నగరం, నల్గొండ, వరంగల్, కరీంనగరం జిల్లాలలో వేరుశనగ అధికంగా పండుతుంది. రాష్ట్రం మొత్తంలో యీ పైరువేసిన సిస్తీర్ణంలో సుమారు నూటికి 90 వంతుల విస్తీర్ణం యీ జిల్లాలలోనిదే.

1960 అక్టోబరులో అంతమయ్యే కాలానికి సంబంధించిన నివేదికనుబట్టి ఎదిగిన చేలపరిస్థితి, రాష్ట్రంలో 1960 జూన్, జూలై, ఆగస్టునెలలలో ఏర్పడిన అసాధారణ వర్షపాటు పరిస్థితులవల్ల సాధారణంగా సంతృప్తికరంగా లేనట్లు తెలుస్తున్నది. సకాలంలో తగినంతగా వర్షాలు కురువని కారణంగా కడప, వరంగల్, కృష్ణా, కర

గడియారము రు. 6/ లకే

టైమ్ పిస్తానవలన 15 బువల్సు గల 5 సంవత్సరముల గ్యారంటీ గల చేతి గడియారము పొందండి. తపాల ఖర్చు 1-25 అదనం. ఈ విధానం మా హామీ మూన్ సెంటును ప్రచారం చేయడానికి ప్రవేశపెట్టితిమి. ఈ పద్ధతి మీకు నచ్చనియెడల డబ్బు వాపసు చేయబడును.

London Trading Agency, (G P- 3.) Jullundur, City.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మి (740 కిలోసై)

శనివారం, నవంబర్ 12

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని. 7 00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15 హిం-వా, 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30 లలిత సంగీత్: కె.ఎస్. గోదామణి, 1.50 తె-వా, 2-00 వాద్యసంగీతం, 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయవాడ నుండి రిలే) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగర వాణి", 7-00 తె-వా, 7-15 మీమాంసా దర్శన్ శ్రీ ఆచార్య జైమిని ప్రసంగము (హిందీ) గుండేరావుహర్కారే 7-30 విజయవాడ వలె, 7-45 ఉర్దూ ప్రసంగము, 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఆం గ్లంలో, 8-15 ఘులామ్ మహమ్మద్ ఖాన్: సారంగి, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8.45 నేటిప్రసంగము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాద్-బి

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసులు 2-20 హైద్రాబాద్ ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రాదేశిక సుగమ్‌సంగీత్, 7-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 పింఛనీదారుని భార్య స్వగతం: మునిమాణిక్యం నరసింహారావు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 కె. అంబుజవల్లి: వీణ, 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే) 1-00 "వనితావాణి", 1-50 తె-వా, 2-00 సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పుస్తకనమీక్ష ఎమ్ ఉమామహేశ్వరరావు, 7-40 ఫిల్మ్ సంగీతము, 8-00 అంబుజవల్లి: వీణ, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతము. 9-00 ఆం-వా, 9-15 హైద్రాబాద్ ఎ వలె, 9-30 అఖిలభారత సంగీతకార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

ఆంధ్రప్రదేశ్‌లో:

పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవాలు

పసర (ములుగు తాలూకా)

ఈ యూరిలో పంచాయతీ రాజ్ వార్షికోత్సవము నవంబరు 1వ తేదీ జయప్రదముగాజరిగినది ఉదయమున నగర సంకీర్తనము ప్రభాతఫేరి జరుపబడెను.

పాఠశాలకు ఎదురుగా నుండు బాటను రస్తావేయుటకు గ్రామస్థులు నూటపదిమంది తయారై మట్టిపని చేసిరి. దానికి గాంధి రోడ్డు అనిపేరు పెట్టిరి. మంచినీటి బావికూడాప్రారంభము చేసిరి.

సాయంకాలము ఫారెస్టు రేంజరు శ్రీ శ్రీనివాసరెడ్డిగారి యధ్యక్షత క్రింద బహిరంగసభ జరుపబడెను.

రాత్రి 10 గంటల నుండి స్థానికులగు ప్రజామిత్ర నాట్యమండలి వారిచే యస్. సుబ్బారావుగారి డైరెక్షన్‌తో "నమస్తే"యను నాటకము ప్రదర్శింపబడెను.

కుదురుమళ్ల (మహబూబునగరం)

పంచాయత్ రాజ్య వార్షికోత్సవము శ్రీ నరసింహారావుగారి అధ్యక్షతన జరుపబడినది. గ్రామములో దాదాపు 30 మంది శ్రమదానముతో రోడ్డు శుభ్రపరచబడినది. ముఖ్యముగా శ్రీ వీరారెడ్డి, శ్రీ నాగిరెడ్డి, కొత్త మొగులయ్య, నరసయ్యగార్లు శ్రమదానములో ముఖ్యపాత్ర వహించిరి. శ్రీ అనంతాచారి ప్రధానోపాధ్యాయులు బడిపిల్లలతో ప్రభాతఫేరి గావించిన పిదప పుష్పవములో ఉపన్యాసము గావించిరి.

బరంపూర్ (ఆదిలాబాదు)

బరంపూర్‌లో ఉదయం ప్రభాతఫేరి బడిపిల్లల ఊరేగింపు పంచాయతీ కార్యాలయమువద్ద జండావందనము సర్పంచుచే జరుపబడినవి పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడినది. శ్రమదానముగా 150 గజములు రోడ్ వేయబడినది.

గబ్బెట (జనగామ)

పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్థులచే ప్రభాతఫేరి జరుపబడినది. గ్రామచావిడిముందు శ్రీ జి. రమణారెడ్డిగారు జండావందనము చేసినఅ నంతరం గ్రామప్రజలు పాఠశాల విద్యార్థులు ఊరేగింపుతో పారలు, గడ్డపారలు, తట్టలతో శ్రమదానకార్యక్రమములో పాల్గొనినారు. శ్రీ వి. ఇంద్రసేనారెడ్డి (జనగామ తాలూకా యువజన కాంగ్రెస్ సభ్యులు)చే జండావందనము చేయబడిన వెంటనే శ్రమదానం రోడ్డు నిర్మాణ కార్యక్రమమునకు శ్రీ జి. సత్యనారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవము చేశారు. విద్యార్థుల ఆటల పోటీలు పెద్దల చెడుగుడు, క్రాడులాగుట ఆటలు జరిగిన అనంతరం అందరికి మిఠాయి పంచబడినది.

గోయిల్‌వాడ (కరీంనగరము)

ఉదయంప్రభాతఫేరిచేసుకొనైనది. తరువాత జండావందనము గావించినైనది. శ్రీ జి. చలపతిరావు సర్పంచ్‌గారలు రోడ్డు మరియు మంచినీరు బావికి ప్రారంభోత్సవము జరిపి శ్రమదానముతో రోడ్డు సుమారు 1 ఫర్లాంగువరకు చేయబడినది. ఆటల పోటీలు జరిపి తరువాత పిల్లలకు మిఠాయి పంచిపెట్టనైనది.

బహిరంగసభలో పురప్రముఖులు పంచాయతీరాజ్య ఆశయాల గురించి ప్రసంగించిరి. బహిరంగసభకు శ్రీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించిరి.

వనిపాకల (నల్లగొండ)

ఉదయము 6-30 గంటలవరకు ప్రాథమికపాఠశాలమరియువయోజన పాఠశాల మొదలగు గ్రామస్థులతో ప్రభాతఫేరిజరుపనైనది. తర్వాతశ్రమదానముతో కచ్చారోడ్డు బాగుచేయనైనది. సాయంకాలము స్థానిక పాఠశాల విద్యార్థులచే ఆటల పోటీలు బహుమానాలు పంచటంజరిగినది.

జూకల్లు (అందోల్)

ఉదయము ప్రభాతఫేరి పాఠశాల విద్యార్థులచే తీయబడెను. పతాకారోహణము శ్రీ నర్సారెడ్డిచే గావించబడినది. విద్యార్థులకు మిఠాయి పంచబడినది. ఆ సాయంత్రము విద్యార్థుల ఆటల పోటీలు జరిగినవి. గెలుపొందిన విద్యార్థులకుపుస్తకములు,బనియన్‌లు, దువ్వెనలు బహుమతులు ఇవ్వబడినవి. శ్రీ డి. కిషన్ రావు ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ శ్రీ ఎం.వెంకయ్యగారలు పంచాయతీ రాజ్యమును గూర్చి ఉపన్యసించిరి.

చిన్నమల్లారెడ్డి (తా॥ కామారెడ్డి)

ఉదయము 6-30గంటలకు ప్రభాతఫేరితో కార్యక్రమ మారంభింపబడెను. బడిలో పతాక వందనము జరిపి బాలురకు మిఠాయి పంచిన పిమ్మట ఉదయము 8 గంటల నుండి పగలు 12 గంటలవరకు శ్రీ కేశవరెడ్డి సర్పంచ్ శ్రీ భాస్కర్ రావు విద్యాసంఘాధ్యక్షులు మొదలైన వారు 6 బ్యాచులుగా ఏర్పడి విద్యార్థులతో సహా గ్రామవీధుల పారిశుద్ధ్యత, మురికిగుంటలుపూడ్చుట, జలదారులు, మిట్టపల్లములను బాగుపరచుట, బడిముందర రమారమి 15 గజముల దారిని సమతలము చేసికొనుట బడిలో బావికి పునాది వేసికొనుట మున్నగు కార్యక్రమములు జరుపబడెను.

ఉద్దెమర్రి (హైద్రాబాదు జిల్లా)

అందురు కలసి గ్రామ వీధులను శుభ్రపరచి శ్రమదానము చేసిరి. తదుపరి గ్రామపంచాయతి. మరియు ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణములకు శంకుస్థాపన గ్రామపంచాయతి అధ్యక్షులైన శ్రీ యస్. బలరాంగారిచే చేయబడినది. సాయంత్రము శ్రీ పొట్టిగారి గౌరారెడ్డిగారి అధ్యక్షతన జరుపబడిన బహిరంగ సభయందు గ్రామపంచాయతి అధ్యక్షులు శ్రీ యస్. బలరాంగారు, మరి పాఠశాలప్రధానోపాధ్యాయులు గారు శ్రీ సయ్యద్ సుల్తానుగారు ఉపన్యసించిరి.

"లింగాల ఘనపురం"

(జనగామ బ్లాక్)

ప్రభాతఫేరి "వచ్చిందోయ్, వచ్చిందోయ్, పంచాయతిరాజ్యంబొచ్చిందోయ్" గేయముతో ఊరేగింపులు జరిపి తరువాత గ్రామములో అరుకంపోస్టు గోతులు, ఒకటి మూత్రశాల నిర్మాణము కావించబడెను; గ్రామవీధులు, సందులు, గొందులు, పరిశుభ్రము గావించబడెను. అనవసరముగా వెళ్ళు వర్షపు నీరును చెరువులోనికి మరలుచుటకుగాను, నాల్గు పర్లాంగుల పొడవు, రెండు గజముల వెడల్పు, గజము లోతుగల కాలువ నిర్మాణము (800) మూడువందల మందిచే నిర్మంచబడెను బహిరంగసభ శ్రీ వెంకటరెడ్డిఅధ్యక్షతనజరిగెను; శ్రీ కె. గోపాల్ రావు, శ్రీ పి. వెంకటయ్య ప్ర. ఉ. అవ్వారు బండయ్య శ్రీ కె. శ్రీశైలం, శ్రీ యం. సత్తయ్య, శ్రీ కె. రామకిష్టయ్య మొదలగు పురప్రముఖులు ఉపన్యసించిరి.

జాపాల (హైద్రాబాదు జిల్లా)

జాపాల (తా॥ ఇబ్రాహింపటన్) గ్రామములో పాఠశాల విద్యార్థులచే ప్రభాతఫేరి గావించబడి పాఠశాలావరణలో గ్రామపంచాయతీ సర్పంచ్‌గారిచే జాతీయపతాకారోహణముగావించబడెను

సాయంకాలము సుమారు 5 గంటలకు గ్రామ పాఠశాల విద్యార్థులకు మరియు అస్మత్‌పూర్, చాంతిఖాన్‌గూడ, గ్రామముల విద్యార్థులకు ఆటల పోటీలు జరిపించి, గెలుపొందినవారికి బహుమతులు పంచబడెను. తదుపరి బహిరంగ సమావేశము ఏర్పాటు గావించబడెను. శ్రీ కె. బసప్ప అధ్యక్షత వహించిరి శ్రీ కె. కోటప్పగారు పంచాయతీ రాజ్‌దినోత్సవమును గూర్చి వివరించిరి. శ్రీ వై. మల్లయ్యగారు మాట్లాడుచు గ్రామాభివృద్ధికై గ్రామప్రజల సహకారమవసరమనిరి.

శాయంపేట (వరంగల్)

పంచాయతీ సభ్యులు ఇంటింటికి తిరిగి తేది 1-11-1960రోజు పంచాయతీ రాజ్య వార్షికోత్సవము చేసుకొమ్మని ప్రజలకు తెల్పుతూ దార్లను పరిశుభ్ర పరచబడి ఈ దిగువ నుదహరింపబడు కార్య క్రమములు జరుపబడినవి.

ఉదయం 4-30 నుండి గం. 5.30ల వరకు ప్రభాతఫేరి తీయబడినది.

ఉదయం 6 గం. లనుండి 8 గం. ల వరకు ఊరేగింపు ఉపాధ్యాయులు విధ్యార్థులు మరియు గ్రామ ప్రజలు.

8 గం. ల నుండి 10 గం. ల వరకు నిర్మాణ కార్యక్రమములకు ప్రారంభోత్సవము.

స్కూల్ నుండి గ్రామము వరకు రోడ్డు నిర్మాణము శ్రీ పి. ధర్మారెడ్డి ఉపాధ్యాయతీ సమితి అధ్యక్షులుగారిచే, మైలారం పోవురోడ్డు శ్రీ హనుమంతరావు బి. డి. ఓ. గారిచే 3 పాఠశాల పునర్నిర్మాణం శ్రీ బి. కైలాసం అధ్యక్షులుగారిచే 4 ఆకెపల్లిరోడ్డు శ్రీ డి. లక్ష్మీకాంతరావుగారిచే.

శిరుకొండ (కోరుట్ల)

గ్రామములో మొత్తము వాడలు వీధులలో గ్రామ పౌరుల శ్రమదానముతో బాగుచేయబడెను. దాదాపు 2000 విలువగల శ్రమదానము చేయబడెను. విద్యార్థులు మరియు గ్రామప్రజలు కలిసి పంచాయతీ రాజ్యం వర్ధిల్లాలి అను నినాదాలతో ప్రభాతఫేరిగావించిరి. పంచాయతీ కార్యాలయము ఎదుట గ్రామ పౌరుల సమక్షమున సర్పంచ్ శ్రీ బి. గోపాల్ మల్లేశంగారు త్రివర్ణ పతాకం ఆవిష్కరించిరి. ఆటలపోటీలు బహిరంగసభ జరిగినవి. కార్యక్రమము శ్రీ మంచాల రామానాథం గారి కృతజ్ఞతలతో ముగించబడెను.

బావాపూర్ [ఖానాపూర్]

గ్రామస్తులుకలసి బావాపూర్ నుండి కొత్తపేటవరకు 40 ఎడ్ల బండ్లతో ఆడవాళ్లు మగవాళ్ళు అందరుకలిసి రోడ్డు వేశారు. తదుపరి పంచాయతీ సభ్యుడు శ్రీ రామమూర్తి పంచాయతీ దినోత్సవము గురించి ప్రజలకు తెల్పినారు.

తెంకట్టి (మెదక్)

ఉదయము ప్రభాతఫేరి. ఊరేగింపులతో కార్యక్రమాలు ఆరంభమైనవి. జాతీయ ధ్వజము ఎగురవేయబడెను.

వీధులపేర్లు వ్రాయబడిన బల్లలకు శ్రీ తుర్కాపల్లి గురునాథరావు దేశ్‌ముఖ్ బి.ఎస్.సి ఎల్.ఎల్.బి గారిశుభహస్తములతో పారంభోత్సవము గావించబడెను.

(150) మంది గ్రామప్రజలు శ్రమదానములో పాల్గొనిరి. సమీప గ్రామమగు శంకరంపేటకు కలుపబడే రోడ్డు నిర్మాణమునకు శ్రీ హరిశంకర్ (తహసిలుదారు తా॥ అందోలు) తమ కరకమలములచే ప్రారంభోత్సవము గావించిరి.

పట్టెం [నాగరకర్నూలు]

గ్రామస్తులంతా ఊరేగింపుతో పంచాయతీ రాజ్యం వర్ధిల్లాలి అనే నినాదాలతో వీధులంతా తిరిగిరి తరువాత శ్రమదానం జరిగినది. ప్రభుత్వ రోడ్డునుండిగ్రామముకు కలిపేరోడ్డుకు శ్రీ యస్. రామచంద్రయ్య (తహశీలుదారు వాగర్ కర్నూలు) శంకుస్థాపన గావించిరి. సాయంత్రం యువజనుల పిల్లల ఆటలపోటీలు జరిగినవి. సాయంత్రము జరిగిన బహిరంగసభకు శ్రీ ఎ. సుదర్శన్ సర్పంచ్ అధ్యక్షతవహించి గెలుపొందినవారికి బహుమతులుప్రదానము గావించిరి.

అ
అద్భుత
ఆనందం

కొత్త టాయిలెట్ సబ్బు
మాయ నుంచి
వచ్చే విశాల నురుగువల్ల
విశా చర్మానికి
పత్రమృదుత్వం పుష్కలంగ
లభిస్తాయి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

తెండరు ప్రకటన

హైదరాబాద్, రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ పశుపోషణ, పాడిక్షేత్రానికి అవసరమైన పది లక్షల పౌనుల కొత్త గడ్డిని సరఫరా చేయడానికై సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లను హైదరాబాదు రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వపశుపోషణ, పాడిక్షేత్రం సూపరింటెండెంటు 1960 నవంబర్ 16వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకు తమ కార్యాలయంలో స్వీకరిస్తారు.

టెండరు వివరాలను పై కార్యాలయంలో ఆఫీసు పనిచేసే ఏదైనా రోజున ఉదయం 10-30 గం లు, సాయంత్రం 5 గం ల మధ్య ఎప్పుడైనా తెలుసుకోవచ్చును. టెండరు ఫారములను నెట్టు ఒకటికి రు. 2-04 న.పై.ల రొప్పున రొక్కంగా చెల్లించి పై కార్యాలయంనుంచి పొందవచ్చును.

(సం.) పి. రంగారెడ్డి

సూపరింటెండెంటు, ప్రభుత్వ పశుపోషణ, పాడిక్షేత్రం
రాజేంద్రనగర్, హైద్రాబాద్- (ఆం-ప్ర)

14 వ సంయుక్త వారము

పి. వి. వి. యస్. యం. వారి

భక్త విక్రమార్క
(తెలుగు)

దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

రాజరాజేశ్వరి- వరంగల్
(Nima) అమర్ పిక్చర్స్ విడుదల.

చలనచిత్రరంగములో నూతనాధ్యాయము ప్రారంభించిన
ఉత్తమ చిత్రము

కె. ఆసిఫ్స్

మొగల్-ఎ-ఆజం

సంగీతం: నౌషాద్.

15 వ సంయుక్త వారం

ప్యాలెస్ ప్యారడైజ్
హైద్రాబాదు సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 3-00, 6-30, 9-45 గం॥

ప్యారడైజ్ టాకీసులో స్త్రీలకు ప్రత్యేక స్థలము.
మరియు నడచుచున్న కేంద్రములు:-
బొరంగాబాద్, బాల్నా, నాందేడ్, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా. రాయ్‌చూర్.

(Bahar) —జెమినీ విడుదల.

10 వ సంయుక్త వారము!

శ్రీ విశ్వభారతి ఫిలిమ్స్: "బర్సాత్ కిరాత్"

(హైద్రాబాద్ దృశ్యములు పంచరంగులలో చిత్రీకరించి)

ఒకే ప్రధాన పాత్రలు:

అశోక్ మనోహర్
హైద్రాబాద్. [illegible]

ఆటలు: 3-30, 6-30, 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

(Trupix) —విజయ విడుదల.

16 వ సంయుక్త వారము
అశ్వరాజ్ వారి

దీపావళి
(నరకాసుర కథ)

తా॥ ఎన్. టి. రామారావు,
సావిత్రి, ఎస్. వి. రంగారావు.

నూర్ మహల్ సెలెక్టు
అంబర్‌పేట బొల్లారం
జి. ఆర్. టాకీస్ హన్మకొండ

2వ వారము

తీరంధాజ్ భారత్
కరీంగర్. మహబూబ్‌నగర్.

ఆటలు: 2-30, 6-00, 9-30.

తర్వాత చిత్రం:

ప్రభాత్ కృష్ణా
నిజామాబాద్ సూర్యాపేట
ప్రేంటాకీస్: నల్లగొండ
(Nima) —పూర్ణా విడుదల.

నేరడుగు [మహబూబు నగరు]

ఉదయము 6న్నర గంటల నుండి దాదాపు (800) జనసమూహముతో ప్రభాత్ ఫేరి జరుపనైనది.

దాదాపు (125)మంది జనులుశ్రమదానముతో 75 రూపాయల విలువగల పనులను పూర్తిచేసి హరిజనవాడలోని వీధులను శుభ్రపరుస్తూ అచ్చటి జనులకు స్వచ్ఛతయొక్క విలువనుతెలియజేయనైనది.

బడిబాలురలో ఆటపోటీలు జరిపి శ్రీ యం. రామచంద్రప్ప ప్రఉ- అధ్యక్షతన జరిగినసభలో పంచాయతీ రాజ్యాన్నిగూర్చి ఉపన్యాసాలు చేయబడినవి.

డిచ్‌పల్లి

గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి. చిన్నయ్య పురజనులు గ్రామ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభాత్‌ఫేరి చేసిరి. తరువాత పోచమ్మవీధిపై రాళ్ళుపేర్చి బాగుచేయబడెను. సాయంత్రము బహిరంగ సభ జరుపబడెను. ఈ సభలో శ్రీ జి. చిన్నయ్యగారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు మరియు మిఠాయి పంచిపెట్టినారు.

గాజినగరం [దేవరకొండ]

గాజినగరం (తా॥ దేవరకొండ)లో పంచాయతీ రాజ్యోత్సవము మహా వైభవముగా జరిగెను. ఉదయము ప్రాథమిక పాఠశాల బాలురు వి.శ్రీ శైలం (ప్రధానోపాధ్యాయులు) మరియు సర్పంచ్ హన్మనాయక్ గారు కలసి గ్రామ ముఖ్యవీధులలో ప్రభాతఫేరి మరియు ఊరేగింపు జరిపినారు. విద్యార్థులకు మిఠాయిపంపిణి జరిగెను. విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖ పౌరులు, పంచాయతీ కమిటీ సభ్యులు సర్పంచ్‌గారు మరియు ఇతర యువకులుకలసిగ్రామమును పరిశుభ్రముచేసిరి. శ్రమదానముదే పాఠశాల గృహనిర్మాణ కార్యక్రమమును ప్రారంభించిరి. బహిరంగ సభ పాఠశాల ఆవరణలో జరిగెను. పంచాయతిబోర్డు సభ్యులు మరియు ఇతర పౌరులు ఉపన్యసించిరి.

తేజాపూర్ [ఆదిలాబాద్]

ఆదిలాబాద్ జిల్లా బోథ్ తాలూకా తేజాపూర్‌లో పంచాయతీ రాజ్య దినోత్సవ సందర్భమున ఉదయము ప్రభాత్‌ఫేరి జరుపబడినది. పాఠశాల విద్యార్థులకు బిస్కట్లు పంచబడినవి. 9 గంటల నుండి శ్రమదాన కార్యక్రమాన్ని పంచయతీ అధ్యక్షులు శ్రీ ఎ. బాపురెడ్డిగారు ప్రారంభించారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, నవం 10

బంగారం	184.12
ఆభరణాలు	185.00
నవరత్న	89.00
వెండి 100 తు॥	227.00
చిల్లర	2.28

నేటి నుండి:
"చౌధ్వీకా చాంద్‌హో యా ఆఫ్ తాజ్‌మహల్"
"అల్లాదూహై దూహై"
పాటలు అండ్ నృత్యములు గల
2 రీళ్ళు ఈస్టుమాన్ కలర్‌లో
చూపబడుచున్నవి.

గురుదత్ సమర్పించు

చౌధ్వీకా చాంద్

36 వ వారం

ప్రభాత్ హైద్రాబాద్.

ఆటలు: 3-15, 6-30, 9-30. గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

- జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్
(Trupix)

4వ సంయుక్త వారము
నటరాజ ప్రొడక్షన్స్

కాలాఆజ్ఞి

అశోక్‌కుమార్, శ్యామ, రాజ్‌మెహర, మినోముంతాజ్, జానీవాకర్.

నిర్మాణ, దర్శకుడు వేడ్‌మదన్ సంగీతం దత్తారామ్

కృష్ణా హైద్రాబాదు లిబర్టీ హైద్రాబాదు

నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

శ్రీ సిరి కార్పొరేషన్ విడుదల.
(Trupix)

4 వ సంయుక్త వారము
పొన్నబూరి బ్రదర్స్ వారి

కాడెద్దులు-ఎకరంనేల

తా॥ ఎన్. టి. రామారావు, జానకి, రేలంగి, బాలసరస్వతి, రమణారెడ్డి, నిర్మల, భానుమతి, పెరుమాళ్ళు.

సాగర్ రాజేశ్వర్
హైద్రాబాదు సికింద్రాబాదు

ఆటలు: 3-0, 6-15 మరియు 9-30.

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —ఈస్టుఇండియా విడుదల.

త్వరలో విడుదల

తన పొరపాటు లేనప్పటికి భర్తచే బహిష్కరించబడినస్త్రీ ఆత్మగాథ.

నల్లపరెడ్డి బ్రదర్స్

కన్నతూతురు
తెలుగు

తారలు:- అంజలి, నాగేశ్వరరావు.

దర్శకత్వం సంగీతం

యోగానంద్ ఎమ్. ఎస్. రంగారావు

(Trupix) మనోశ్వరి పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారము

అశోక్ పిక్చర్స్ కల్పన

అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి

రాయల్

హైద్రాబాద్.

అలంకార్

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

జగన్ పిక్చర్స్ విడుదల.

Trupix.



ఏ. సస్ కల్వీసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమిషన్ ఏజంట్
ఉస్మాన్ గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నం. 4412

హైద్రాబాద్, నవంబర్ 10

(క్వింటల్ ధరలు)

	రు. న.	రు. న
వానకరాంబు	54-50	62-50
గర్కులు	42-80	47-80
పాలకుర్కులు	57-50	61-10
24 నంబర్లు	65-20	68-10
బంగారుతీగెలు	60-70	66-10
గొల్లెలియ్యం	41.90	44.60
కుసుమలియ్యం	58-90	61-10
దొడ్డు లియ్యం	50-10	56 20
కెంపరు గొ.	52-70	60-75
పాంబర్లు		
కొత్త పాంబర్లు	64-80	74-10
మూకలు	88-10	45-50
వరంగల్ పాం.		
బన్సీగోధుమలు	58-00	67-00
కుమ్మలు	64-30	66-00
కందులు పెద్దవి కొ.	44-65	48-23
కందులు చిన్నవి కొ.	37 50	42-50
బుమములు	40-00	45-50
సెనగలు	44.00	45-75
శెల్లం	80-00	42.00
పెసళ్ళు కొ.	43-25	45-55
తెల్లజొన్నలు	43-25	47-00
పచ్చ జొన్నలు	86-50	87-00
మిరపకాయలు	120-00	240-00
రమపు	104-00	108-00
ఉల్లిగడ్డ కొ.	20-00	27-00
చింతపండు కొ.	50-00	100-00
నల్ల పులుపలు	87-50	89-00
తెల్లపుప్పులు	100-00	115-00
పర్దలు	38-00	40-00
పెద్ద కందిపప్పు	67-00	69-66
చిన్న కందిపప్పు	59-00	60-75
సెనగపప్పు	55-87	57-16
పెసరపప్పు	58-00	60-75
మినుపపప్పు	62-50	64-30
అముదాలు	64-50	66-00
అంకపిండి	42-00	42-87
ఇలాతికాయ చి.	71-00	78-00
యెర్రనువ్వులు	100-00	107-00
పల్కుమాకె	191-00	
యెర్ర బొబ్బర్లు	54-00	56 00
అల్లం		
యెల్లిగడ్డ	85-00	4-000

(10 కిలో గ్రాములు)

పత్తిగింజలుచిన్నవి కొ.	31.26	33-00
కర్పతి గోధుమలు	67-00	69-66
యెర్రగోధుమలు	52-50	50-00
లంకపప్పు	87-50	89-80
ధనియాలు	115-00	121-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకో వచ్చును.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు నవంబరు 10

ప్రారంభం	31—70
ముగింపు	31—50

జవుళి పరిశ్రమ ప్రస్తుత సమస్యలు

న్యూఢిల్లీ, నవంబరు10

భారతప్రత్తిమిల్లుల సమాఖ్య ప్రతినిధులు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగోను కలుసుకుని జవుళి పరిశ్రమ ప్రస్తుత సమస్యలను గురించి ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. ధరలను వస్త్రాలపై ముద్రించడం వల్ల ధరల తగ్గుదల విషయంలో మంచి ప్రయోజనం కలిగినదనీ, నూలు వస్త్రాలు, నూలులపై ధరలను ముద్రించాలన్న తమ సమాఖ్య పథకాన్ని అనేకమిల్లులు అచరణలో పెట్టినవనీ, ధరలు నిలబడతాయని జవుళిపరిశ్రమ యిప్పుడు ఆశిస్తున్నదనీ వారు మంత్రికి తెలియజేశారు.

ముడి ప్రత్తిధరల యొక్క ప్రస్తుత పోకడను గురించి చర్చ జరిగింది. ప్రస్తుత పంటకాలంలో ముడి ప్రత్తిధర ప్రభుత్వం ప్రకటించిన గరిష్ఠ ధరలకు లోబడి వుండగలదని తెలియజేశారు.

ధరలు ఆ గరిష్ఠ మొత్తాలను మించి వున్న సందర్భాలలో చెక్కుచైల్ కమిషనరు వస్త్రాల నిలవలను స్వాధీనం చేసుకున్నారనీ, అందువల్ల ధరలు తగ్గడం జరిగిందనీ, ప్రభుత్వం ప్రకటించిన ధరకుమించి ముడి పత్తిని ఖరీదు చేయరాదని సమాఖ్య మిల్లులకు తెలియచేసినదనికూడా వెల్లడించారు, ముడిపత్తి తెచ్చుకునే విషయంలో ఎట్టి ఇబ్బందులున్నా మిల్లులవారు చెక్కుచైల్ కమిషనరు దృష్టికి వాటిని తీసుకురావచ్చును. ముడి ప్రత్తి ధరలు ప్రస్తుత పంట కాలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించిపోవనీ, చెక్కుచైల్ కమిషనరు కార్యాలయం కడుజాగ్రత్తతో పరిస్థితిని కనిపెడుతున్నదనీ తెలియజేయబడింది. నూలు వస్త్రాలు, నూలు సరసమైనధరల విషయంలో టారిఫ్ కమిషన్‌కు నివేదించే విషయంపై కూడా చర్చ జరిగింది. అమ్ముకంధరలు స్వల్ప కాలిక దృష్టితో నిర్ణయించడంగాక ఉత్పత్తి వ్యయం, పెట్టుబడుల స్వభావం, ప్రతిఫలం పంపిణీ వ్యయాల ఎగుడు దిగుడులను లెక్కలోకి తీసుకుని ధరల నిర్ణయ విధానం రూపొందించాలని శ్రీ కనుంగో అన్నారు. టారిఫ్ కమిషనుకు ఆ విషయాన్ని నివేదించినప్పుడు సమాఖ్యవారు వెల్లడించిన అభిప్రాయాలను దృష్టిలో వుంచుకుంటామని శ్రీ కనుంగో తెలియజేశారు.

లేఖావళి

"వెండిబంగారు వర్తకులకు అన్యాయం"

ఆర్యా!

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెండిబంగారు వస్తువులపైన నూటికి అర్ధరూపాయి చొప్పున 1959 సం॥ సేల్సుటాక్సు ఎమెండుమెంటు ఆక్టులో అమ్ముకంపన్ను విధించి వున్నారు. ఆ రీతిగానే, యీరోజువరకు పన్నువసూలు చేస్తూవున్నారు. కాని యిప్పుడు "బులియన్" అంటే కత్తిలేని మేలిం బంగారంఅని, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీ సంవత్సరం తీర్పు యిచ్చినదిగనుక పరాబువర్తకులు, మేలిం లో రాగికలిపి, శవరి, వన్నెబంగారం అమ్ముతున్నారు. గనుక పరాబు వర్తకులకు, జనరల్ టాక్సు నూటికిరెండు రూపాయలుచొప్పున పన్నువిధిస్తామని సేల్సుటాక్సు డిపార్టు మెంటువారు సదరు సేల్సుటాక్సు ఆక్టుకు వివరిశార్థములు చెప్పుచూ, విజయవాడలో కొందరు పరాబువర్తకులకు 1959-60 సంవత్సరం, అసెస్ మెంటుకు "షోకాజ్" నోటీసులు యిచ్చివున్నారు. సదరు హైకోర్టుతీర్పు 1950 సం॥ హైద్రాబాదు జనరల్ సేల్సుటాక్సు ఆక్టుమీద యిచ్చినది. మనఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్సుటాక్సు ఆక్టు 1957 సంవత్సరంలో "బులియన్ అండుస్పేషి" అని పదములువాడి వున్నారు. సదరు హైకోర్టుతీర్పు తెలంగాణకు సంబంధించినది, గనుక మనకువర్తించదు 1959 సంవత్సరములనుండిమద్రాసు జనరల్ సేల్సుటాక్సుఆక్టు మొదలు ఈరోజు వరకు వాడుచున్న పదములు, ఒకే మాదిరివున్నను, గడచిన 20 సంవత్సరములనుండి లేని యీ విపరీతార్థములు యిప్పుడు ఎలావచ్చినది తెలియడము లేదు. యిలాఅయితే ప్రతి పరాబు వర్తకుడు కొన్నివేల రూపాయలు నష్టపడవలసి వచ్చును. యీ విషయం చర్చించుటకు 30- 10- 60 సం॥ ఆదివారమురోజున, మచిలీపట్నంలో, ఆంధ్రప్రదేశ్ వెండి బంగారు నగలు డైమండ్సు వర్తక సంఘం (రిజిష్టర్డు-రాజమండ్రి) వర్కింగు కమిటీ సమావేశము జరిగినది. సదరు సమావేశములో "యీ విధముగా ఎక్కువ పన్నులు వసూలుచేయటం అన్యాయమని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనచేసి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఆర్థిక మంత్రి గౌ॥ కాసు బ్రహ్మానందరెడ్డి గారివద్దకు డెప్యుటేషను వెళ్ళుటకు" తీర్మానించిరి. గనుక ప్రతిపరాబువర్తకుడు, సంఘములు యీ విషయములో పరాబులకు అన్యాయం జరుగకుండా ఆందోళనచేసి, యీ అన్యాయమును ఖండించ వలసినదిగా కోరుచున్నాము. ఇట్లు

నిమ్మల సాంబశివరావు

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద ఫార్మశీల సంఘము

విజయవాడ, నవంబర్ 10

ఈ సంఘ సమావేశము విజయవాడలో డా॥ కం. విష్ణువర్ధనరావు గారి సారస్వామృతండిపోయందు జరిగినది.

శ్రీ కం. విష్ణువర్ధనరావు శ్రీ వెంపటి కోటేశ్వరశాస్త్రి, శ్రీ ముక్కామల వెంకటశాస్త్రి, శ్రీ కె. వి. యస్. అవధాని, శ్రీ వోలేటి వెంకటాజు, శ్రీ డి. యల్. నారాయణ, శ్రీ చక్రవర్తుల నరసింహాచార్యులు, సీవుల్సు మెడికల్ ప్రొడక్టు ప్రొప్రయిటరుగార్లు హాజరైరి.

సమావేశము శ్రీ వెంపటి కోటేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతన సమావేశమైనది. కేంద్ర ప్రభుత్వము వారు ఈ మధ్య స్పిరిట్సుయస్ ప్రపరేషన్ యాక్టు అండ్ మెడిసినల్ అండ్ టాయిలెట్సు ప్రపరేషన్ యాక్టు, డ్రగ్సుయాక్టు మొదలైన ఆక్టులద్వారా ఆసవారిష్టముల మీద నిర్బంధములు కలుగచేయుచు ప్రకటించిన ప్రకటనలు ఆయుర్వేద ఫార్మశీల వారికేగాక ప్రతి ఆయుర్వేద వైద్యునకుకూడ వైద్యము చేసుకొనుటకు స్వతంత్రమును నశింప చేయుచున్నది. పై నిర్బంధములను తొలిగించుటకుగాను ఆంధ్ర ప్రభుత్వము ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు తెలియ చేయుటకు ఈ క్రింది సభ్యులుగల సంఘమును ఎన్నుకోవడ మైనది. 1 శ్రీ కం. విష్ణువర్ధనరావు, 2 శ్రీ డి. యల్. నారాయణ, 3 శ్రీ ము వెంకటశాస్త్రి, 4 శ్రీ చ. నరసింహాచార్యులు, 5 శ్రీ వెంపటి కోటేశ్వరశాస్త్రి. వీరుగాక యితర ఫార్మశీల వారుకూడ ప్రభుత్వమువద్దకు వచ్చే యెడల వారినికూడా కలుపుకొని రాయబారము వెళ్లుటకు తీర్మానించడ మైనది.

అచ్చంపేట పంచాయతీ సమితి

మహబూబునగర్, నవం 10

పంచాయతీ సమితి అచ్చంపేటలో శ్రీ బి. రామోదర రెడ్డి అధ్యక్షతన సమావేశమైనది. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు కూడ సమితి సమావేశములో పాల్గొన్నారు.

కింగ్‌కోఠీవద్ద నిషేధాజ్ఞలు

కింగ్‌కోఠీపరిసరాల్లో చుట్టూ అరమైలు దూరంలో సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు జరుగరాదని నగర పోలీసు కమిషనర్ నిషేధాజ్ఞలు జారీ చేశారు. 11 వతేదినుండి 17 వరకు యీ నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. కింగ్‌కోఠీపార్లిమెంటరీ ఉద్యోగులు ప్రదర్శనలు ఉద్దేశిస్తున్నందున యీ నిషేధాజ్ఞలు అమలు జరుపబడుతున్నాయి

బెయిలుపై ఖుర్షీదుహసన్ తోశాలాల్‌ల విడుదల

వాంపల్లి పోలీసులచే అరెస్టు చేయబడిన మోటార్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఖుర్షీద్‌హసన్ వెయ్యి రూపాయల వ్యక్తిగతబాండు, వెయ్యి రూపాయల రెండు సెక్యూరిటీలమీద బెయిలు మంజూరై విడుదలయినాడు. ఈ సందర్భంలోనే అరెస్టయిన సుందర్లాల్ కంపెనీభాగస్వామి శ్రీ తోశాలాల్ కూడా గత రాత్రే బెయిలుపై విడుదలయ్యాడు.

హరిజన నాయకుని మరణము

7-11-60వ తేదీ సాయంత్రం చంచలగూడెం శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయము వద్ద ప్రముఖ కాంట్రాక్టరు శ్రీ దువ్వల చెన్నకృష్ణయ్య మరణవార్తవిని హైద్రాబాదు, సికింద్రాబాదులలో వారి నేహితులు దుఃఖములో మునిగిరి. సౌజన్యసేవా సమితి అధ్యక్షులుగానుండి వారుచేసిన సేవను శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ డి. సంజీవయ్య, శ్రీ మాడపాటిహనుమంతరావు ఇతర మంత్రులు శ్లాఘించి ఉండిరి. వారి అంత్యక్రియలకు వేలాది ప్రజలువిచ్చేసి వారిఆత్మశాంతికై హృదయపూర్వక ప్రార్థనలు జరిపి, వారికుటుంబమునకు సానుభూతి తెలిపిరి.

ఏర్ మార్షల్‌కు శ్రద్ధాంజలి

ఏర్ మార్షల్ ముఖర్జీ టోకియో నగరంలో గత మంగళవారం రాత్రి చనిపోయినందున మృతునిపట్ల గౌరవ సూచకంగా ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రభుత్వ భవనాలమీది జాతీయ పతాకాలు 10 వ తేదీ అవనతం చేయబడ్డాయి.

సెంట్రల్ రైల్వే

వేలంఅమ్మకం ప్రకటన

భారతరైల్వేల చట్టం 9 (1890) లోని 55, 56 సెక్షన్ల ప్రకారం అధికంగా ఉండి సమోదు కాకుండా ఉన్న ఇనుప సామగ్రి, గాజు సామానులు, ఇతర అనేక వస్తువులు 1960 నవంబరు 27, డిసెంబరు 4, 11, 18 తేదీల్లో (ఆదివారాలు) ఉదయం 10-30 నుండి 5 గంటలవరకు సికింద్రాబాద్‌లోని అన్‌క్లెయిమ్డ్ గుడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసులో బహిరంగ వేలం వేయబడుతాయి వేలానికి ఉంచబడిన వస్తువుల వివరాలు అమ్ముకం పరతులు మున్నగునవి గల సైక్లోస్టయిల్డు కాపీలు వేలం అమ్ముకానికి ఒకవారం ముందుగా అన్‌క్లెయిమ్డ్ గుడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసు ఇన్‌ఛార్జిగారికి దక్కగలవి. పూర్తి వివరాలు క్లెయిమ్స్ సూపరింటెండెంటు వద్దనుండి కూడా పొందవచ్చును. నవంబరు 26, డిసెంబరు 3, 10, 17 తేదీలు శనివారాల్లో వేలం వస్తువులను తనఖీ చేసుకోవచ్చు. తనఖీ సమయం ఉదయం 11 నుండి 1 వరకు మళ్ళీ సాయంత్రం 2 నుండి 5 వరకు.

క్లెయిమ్సు సూపరింటెండెంటు

క్లెయిమ్స్ సూపరింటెండెంటు ఆఫీసు,

సికింద్రాబాద్.

10-11-1960

రు. 5/-కు కెమెరా!



మా మైన్ సిస్టమ్ పథకము ద్వారా అందమైనట్టి ఇంగ్లీషు ఫోల్డింగ్ కెమెరాను రు. 5/-లకు పొందండి. పోస్టేజి రు. 1/25 అదనము.

గమనిక: మా కాశ్మీర్ సెంట్‌ను అభివృద్ధిచేయుటకు ఈపథకము ప్రవేశపెట్టబడినది. దీనిని విని యోగించుకోండి!

Indian Chamber of Science. [G. P. H.] Jullundur City

రాష్ట్రపతి పోకలు

రాష్ట్ర ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, 1960నవంబరు 15వ తేదీ మధ్యాహ్నం 2 గం. లకు శారులో బయలుదేరి సాయంత్రం 4 గం. లకు జీడికల్లు (జనగామ తాలూకా) చేరుతారు. ఆదేరోజు రాత్రి 8గం. లకు రాజధానికి తిరిగి వస్తారు.

ఆయన తిరిగి నవంబరు 16వ తేదీ ఉదయం 7 గం. లకు బయలుదేరి బొగ్గు చెడతారు. 17వ తేదీ మధ్యాహ్నం 12-30 గం. లకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

29-11-1960

రామేశ్వర యాత్ర

2-12-60తిరువణ్ణామలై జ్యోతిర్లింగ దర్శనమహాభాగ్యవిశేషము.

22 రోజులు! 47 క్షేత్రములు!! రు. 125/- లు!!!

రిక్షాబండి, గుఱ్ఱపుబండి చార్జీలు, రెండుపూటలు బ్రాహ్మణ భోజనంతోసహా.

వివరములకు: D. S. R. ట్రావెల్సు సర్వీస్, 8-5-1056 దీపక్ రెస్టారెంటు, నారాయణగూడా-హైద్రాబాదు.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

తేది 10-11-1960

వాయిదా వేయబడిన హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సమావేశము 1960 నవంబర్ 16 బుధవారము సాయంత్రము 4 గంటలకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో యీ దిగువ అంశాల పరిశీలనకై జరుగును:

1960 అక్టోబరు 21 నాటి 3వ నంబరు అజెండాలోని 8 నుండి 21 వరకుగల అంశాలు.

1960 అక్టోబరు 27 నాటి 4వ నంబరు అజెండాలోని 23 నుండి 25 వరకు గల అంశాలు.

సెక్రటరీ

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

జంటనగరములలో అతి త్వరలో విడుదల

ఎం.ఆర్.ఎం. ప్రొడక్షన్సు: మావూరి అమ్మాయి [తెలుగు]

: తారాగణం : సావిత్రి, గణేశ్, దేవిక, తదితరులు.

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్.

స్టూడియో: ఎ. వి. ఎమ్

ఆంధ్రలో 20 కేంద్రములకువైగా ఇప్పుడు 5వ వారంనడుస్తూంది

(Trupix) —కర్నాటక ఫిల్మ్స్ విడుదల

నేడు సా॥ 3-30 నుండి విడుదల

శాస్త్ర పరిజ్ఞానములో నూతన వింతలు చూపు విశేషవంతమైన గాథ.

పీపుల్ పిక్చర్స్ సమర్పించు

ఏర్ మెయిల్

తా: రంజన్, మాలిని, రాజన్‌కపూర్, జ్యోతి (మద్రాస్ సిస్టర్స్) శశికల అండ్ మాల.

దర్శకత్వం: పటేల్ సంగీతం: శార్దూల్ క్వాత్ర

యాకుత్ మహల్ హైద్రాబాదు తాజ్ మహల్ హైద్రాబాదు

మరియు మోహన్ - నిజామాబాద్

(Trupix) —జనరల్ ఫిల్మ్ ఏజన్సీస్ విడుదల.

నేడు సా॥ 2-30 నుండి గొప్ప విడుదల

మానవుడు జన్మతః గొప్పవాడుకాడు అయితే ఒక మహత్తర శక్తివల్ల గొప్పవాడు కావచ్చును. దుర్వ్యవహారవంతుడై వివాహితుడైనప్పటికి, త్యాగముచేసి భక్తునిగా మారిన వ్యక్తి మహత్తరగాథ.

జి. వి. ఎస్. ప్రొడక్షన్స్ భక్త రఘునాథ్

(తెలుగు)

(పూరీ జగన్నాథ్ మాహాత్మ్యం)

తా॥ జమున, సూర్యకాంతం, కాంతారావు, నాగయ్య, రేలంగి మరియు ఎన్. టి. రామారావు, గుమ్మడి.

కమల్ హైద్రాబాదు. చిత్రా సికింద్రాబాదు. లక్ష్మి వరంగల్.

(Trupix) —మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

నేడు సా॥ 3-30 నుండి మహత్తరమైన విడుదల

శాస్త్రీయమైన పాటలు, కన్నులపండువైన నృత్యములతో నిండిన మహత్తర పౌరాణిక గాథాచిత్రము

పరమభక్తాగ్రేసరుని పవిత్రగాథా చిత్రము.

ప్రభా పిక్చర్

శ్రవణ్ కుమార్

తా: అనంత్‌కుమార్, నవనీతాంకర్, అతాఉల్లాఖాన్, ఎస్. ఇ. ప్రేమ్, సుందర్, బి. ఎమ్. వ్యాస్, యశోధరభట్టు.

దర్శకత్వం: శరద్ దేశాయ్ సంగీతం: శివరామ్ లిరిక్స్: భారత్ వ్యాస్

జమురుద్ మహల్

హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —జనరల్ ఫిల్మ్ ఏజన్సీస్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A. P.)